


teenmaardesk@gmail.com

RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు...

తెలుగు దిన పత్రిక




## టెట్ నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్

**ఈ మేరకు అధికారిక ఉత్తర్వులు జారీ**

.. వివరాలు 2లో

ములుగు | సంపుటి : 02 | సంచిక : 330 | చీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | శుక్రవారం | 15 మార్చి 2024 | పేజీలు : 08 | వెల ‘ 5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.



## రెండంచెల ఎన్నికల విధానాన్ని సిఫార్సు చేసిన కోవింద్ కమిటీ

**ఎన్నికల్లో హంగ్ వస్తే మళ్లీ ఎన్నికలు**

న్యూ ఢిల్లీ, మార్చి 14 (తీన్మార్ న్యూస్): దేశంలో ఏకకాల ఎన్నికలకు (వన్ నేషన్ , వన్ ఎలక్షన్ ) సంబంధించి మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలోని ఉన్నతస్థాయి కమిటీ పలు సిఫార్సులు



# ఒంటిపూట బడులకు వేళాయె



## తెలంగాణలో నేటి నుండి ఒంటిపూట బడులు

ఉదయం 8 గ.ల నుంచి మధ్యాహ్నం 12.30 వరకు తరగతులు

ప్రైవేటు యాజమాన్యాలు నిబంధనలు పాటించాలని స్పష్టం

10వ తరగతి పరీక్షా కేంద్రాలకు మధ్యాహ్నం ఒంటి గ. నుంచి 5 గ.ల వరకు

2023-24 విద్యా సం.కి ఏప్రిల్ 23వ చివరి పని దినంగా నిర్దేశం

హైదరాబాద్, మార్చి 14 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలోని అన్ని పాఠశాలలు ఈ నెల 15 నుంచి ఒంటిపూట తరగతులు నిర్వహించాలని పాఠశాల విద్యాశాఖ ఆదేశించింది. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 వరకు తరగతులు నిర్వహించాలని చెప్పింది. ప్రభుత్వ పాఠశాలలతోపాటు ఎయిడెడ్, ప్రైవేటు యాజమాన్యాలన్నీ ఈ నిబంధనలు తప్పకుండా పాటించాలని స్పష్టం

మిగతా 2 లో

## సూర్యాపేటలో ఇందిరమ్మ ఇండ్ల పైలాన్ ఆవిష్కరణ

**కార్యక్రమంలో గృహ, రెవెన్యూ మరియు నీటి, పౌర సరఫరాల శాఖ మంత్రులు**




సూర్యాపేట, మార్చి 14 (తీన్మార్ న్యూస్): హుజుర్ నగర్ లో రామస్వామి గట్టు సమీపంలోని సింగల్ బెడ్ రూమ్ ఇండ్ల పైలాన్ ను గురువారం ఆవిష్కరిచారు. ఈ కార్యక్రమంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, గృహ, రెవెన్యూ మరియు నీటి, పౌర సరఫరాల శాఖ మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడారు. దేవాలయ

మిగతా 2 లో

## మల్కాజ్‌గిరి లోక్‌సభ స్థానంపై కన్నేసిన కాంగ్రెస్



తీన్మార్ బ్యూరో, మార్చి 14 (తీన్మార్ న్యూస్): కాంగ్రెస్ ఆశావహుల్లో బలమైన అభ్యర్థి కోసం అధిష్టానం కసరత్తు చేస్తోంది. ఇప్పటికే ఈ స్థానంలో బీజేపీ నుంచి ఈటల రాజేందర్ బరిలోకి దిగుతున్నారు. బీఆర్ఎస్ నుంచి ఉద్యమకారుడు శంబిపూర్ రాజుకు టికెట్ దాదాపు ఖరారైంది. దీంతో ఈ ఇద్దరు నేతలకు దీటైన అభ్యర్థిని

మిగతా 2 లో

## గట్టమ్మ దేవాలయంలో ముదిరాజ్ పూజారులలకు పోలీస్‌లే రక్షణ ఇవ్వాలి

ఉత్తర్వులు జారీ చేసిన తెలంగాణ హై కోర్ట్

హై కోర్ట్ ఉత్తర్వులను అమలుచేయాలి

మెపా రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్



ములుగు, మార్చి 14 (తీన్మార్ న్యూస్): గత కొద్ది రోజుల క్రితం జకారంలోని గట్టమ్మ దేవాలయం ఆలయ పూజారులుగా ఎవరు సేవలు అందించాలి అనే దాని మీద చోటు చేసుకున్న పరిణామాల నేపథ్యంలో ములుగు జిల్లా జాకారం గ్రామ పరిధిలో ఉన్న గటమ్మ దేవాలయంలో పూజారులుగా ముదిరాజ్ లు అర్హులే అని గతంలో కోర్టు మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చినా కూడా కొందరి అత్యుత్సాహం వలన అక్కడ జరిగిన పరిణామాల నేపథ్యంలో ముదిరాజ్ లపై %ూజ ూ%, అట్రాసిటీ కేసులు పెట్టడం జరిగిందనీ, అలాంటి వాటిని కోర్టు పరంగా తేల్చుకుంటాం అని, ముదిరాజ్ పూజారులకు పోలీస్‌లు

మిగతా 2 లో

## అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలకు పాఠశాల నిర్వహణ బాధ్యతలు

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి

ప్రతి ప్రభుత్వ పాఠశాలకు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఏర్పాటు

జూన్ 10లోపు పాఠశాలలో కనీస సదుపాయాల కల్పన పూర్తి

అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఏర్పాటు పై జిల్లా కలెక్టర్ లతో వీడియో సమావేశం



హైదరాబాద్, మార్చి 14 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాల నిర్వహణ బాధ్యతలను ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలకు అప్పగించిందని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. గురువారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులతో కలిసి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఏర్పాటుపై జిల్లా కలెక్టర్ లతో వీడియో సమావేశం నిర్వహించి సమీక్షించారు. వీడియో కాన్ఫరెన్స్ లో సీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న

మిగతా 2 లో

SBI
RECRUITMENT

## గ్రామీణ ప్రాంతాల్లో సామాజికాభివృద్ధిలో ఎస్‌బీఐ

**ఎస్‌బీఐ యూత్ ఫర్ ఇండియా ఫెలోషిప్ ప్రోగ్రామ్ రూపాకల్పన**

తీన్మార్ బ్యూరో, మార్చి 14 (తీన్మార్ న్యూస్): సామాజిక సేవపై ఆసక్తి ఉన్న గ్రాడ్యుయేట్స్, యంగ్ ప్రొఫెషనల్స్‌కు గుడ్‌న్యూస్. స్టేట్ బ్యాంక్ గ్రూప్‌లోని %ాదీ×% ఫౌండేషన్ ఎస్‌బీఐ యూత్ ఫర్ ఇండియా ఫెలోషిప్ ప్రోగ్రామ్ 12వ బ్యాచ్ కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. దేశంలో సామాజికంగా మార్పులు తీసుకురావడం లక్ష్యంగా ఎస్‌బీఐ ఈ కార్యక్రమానికి రూపకల్పన చేసింది. తాజాగా 2024కు సంబంధించిన ఫెలోషిప్ ప్రోగ్రామ్‌ను సంస్థ

మిగతా 2 లో




## గ్రూప్-1 దరఖాస్తుల గడువు పొడగింపు

**సర్వర్ పనిచేయకపోవడంతో నిర్ణయం తీసుకున్న టీఎస్పీఎస్సీ**

తీన్మార్ బ్యూరో, మార్చి 14 (తీన్మార్ న్యూస్): గ్రూప్-1 దరఖాస్తుల గడువును తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పొడిగించింది. రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న 563 గ్రూప్-1 పోస్టుల భర్తీకి గత నెల 19న నోటిఫికేషన్ విడుదలైన విషయం తెలిసిందే. అయితే ఫిబ్రవరి 23 నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరిస్తోంది. కాగా బుధవారం

మిగతా 2 లో



## పదో తరగతి పరీక్షలకు ఉన్న నిమిషం నిబంధన తొలిగింపు

ఎగ్జామ్ ప్రారంభమైన 5నిమిషాల వరకు పరీక్ష కేంద్రంలోకి అనుమతి

గ్రేస్ టైమ్ ను పొడిగిస్తూ ఎస్సెస్సీ బోర్డు నిర్ణయం

.. వివరాలు 2లో

తీన్మార్
తెలుగు దినపత్రిక

## ఎవరికి నష్టం, ఎవరికి లాభం?

మొత్తానికి త్వరలో జరగనున్న లోక్ సభ, ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఎన్నికలకుగాను బిజెపి తో తెలుగుదేశం పార్టీ పొత్తు కుదిరింది. ఇప్పటికే బిజెపి ప్రధాన పక్ష్యంగా ఉన్న ఎన్‌డిఎ కూటమిలోని జనసేన పార్టీతో టిడిపి జత కూడి ఉన్నది. సీట్ల పంపకం స్థూలంగా జరిగినప్పటికీ బిజెపి, జనసేనలు ఏఏ స్థానాల నుండి పోటీ చేయాలనేది ఇంకా స్పష్టం కావాల్సి ఉంది. ఈ పొత్తులో ఎవరి ప్రయోజనాలు ఎంత , ఎవరి భవిష్యత్తు ఎంత అనేది లోతుగా పరిశీలించాల్సిన అంశాలు. ముందుగా ఐదేళ్ల క్రితం ఇదే ప్రధాని మోడీ దేశీయాంగశాఖ మంత్రి అమిత్ షాలు ఇదే చంద్రబాబు చేతిలో ఘోర అవమానాలు, వ్యక్తిత్వ హననాలకు గురయ్యారు. నేడు బిజెపి నాయకులు, మోడీ, అమిత్ షాలు అవన్నీ మరిచి ఏం ఆశించి ఈ ఎన్నికల్లో చంద్రబాబుతో పొత్తు కుదురుచుకున్నారు? వ్యక్తిగతం కంటే పార్టీ హితమే మిన్నగా భావించి లోక్‌సభలో 400 పైగా స్థానాలు సాధించి చరిత్ర సృష్టించాలనుకునే రంధితో చంద్రబాబుతో చేతులు కలిపినట్లు అర్థమవుతున్నది. ఇదే నిజమైతే ఆంధ్రప్రదేశ్‌లో వైఎస్‌ఆర్‌సిపిని ఓడించి బాబును అధికారంలో కూర్చోబెట్టడానికి కాదనేది అంతర్గత అర్థంగా కూడా స్పష్టమవుతున్నది. మరి ఆ చరిత్ర కోసం వైఎస్‌ఆర్‌సిపితోనే పొత్తు కుదుర్చుకోవచ్చుగా అనే సందేహామూ వస్తుంది. కానీ జగన్ పొత్తులకు వ్యతిరేకి. పైగా బిజెపితో కలిస్తే ముస్లిం, క్రిస్టియన్ మైనారిటీ వర్గాలు దూరం అవుతాయనే భయం కూడా జగన్‌కు ఉండి ఉంటుంది. బిజెపితో పొత్తులో బాబు సుప్రయోజనం కూడా ఇమిడి ఉంది. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చినా రాకపోయినా కేంద్రంలో కచ్చితంగా అధికారంలోకి వచ్చే కమలదళం నీడలో కోర్టు కేసుల నుండి ఉపశమనం పొందవచ్చునని ఊరడిల్లవచ్చుననేది చంద్రబాబు నమ్మకం. వ్యక్తిగతంగా చంద్రబాబుకు కలిగే ప్రయోజనాన్ని పక్కనపెడితే ఈ పొత్తు వల్ల తెలుగుదేశం పార్టీకి రాజకీయంగా ఒరిగేదేమిటి. ఎన్నికల సమయంలో అధికార పార్టీ ఆగడాలకు అవకాశం లేకుండా ఎన్నికలు స్వేచ్ఛగా, సజావుగా జరుగుతాయనే ఒక భరోసా తప్ప గొప్పగా ఏదో జరుగుతుందని కనిపించట్లేదు. ఆంధ్రప్రదేశ్‌లో బిజెపి చాలా నామమాత్రంగా ఉన్న పార్టీ. తమకు విద్యావంతులు నగరఓటర్లలో ఆదరణ ఉంటుందని బిజెపి వారు అనుకున్నా ఆ రాష్ట్రంలో ఈ నమ్మకం పనిచేయదు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా, రైల్వేజోన్, విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ తదితర అంశాలలో కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి నిర్వాకం నిర్లిప్తతలు ఆ రాష్ట్ర ప్రజల మదిలో ఇంకా సజీవంగానే ఉన్నాయి. ఈ అంశాల గురించి ఆలోచించేవారు ఎక్కువగా వారు అనుకునే విద్యావంతులు, నగర ఓటర్లే.

దేశాన్ని ప్రధాని మోడీ ఎంతో సమర్థంగా పరిపాలిస్తున్నారని ఆంధ్ర బిజెపి నాయకులు చెప్పుకుంటున్నప్పటికీ బయట పల్లకీల మోత సరే ఇంట్లో ఈగల మోత గురించి పట్టించుకోరు ఏంటని ఎందుకని ఆ నగర ఓటర్లు విద్యావంతులు ప్రశ్నిస్తూనే ఉన్నారు. ఇకపోతే ఆంధ్ర బిజెపిలోని నాయకులంతా తెలుగుదేశం గోత్రీకులే. తెలుగు దేశానికి వెన్నుదన్నుగా ఉండే కమ్మ సామాజిక వర్గంకు చెందినవారే. ఈ పొత్తు కుదిరినా కుదరకపోయినా వారు వారి బంధుజన సందోహం తెలుగుదేశం పార్టీకి విధేయంగా ఉండేవారే. కొద్దోగొప్పో కాపు సామాజిక వర్గం వారున్నా వారూ కుల బలాలతో నడిచే ఆంధ్ర రాజకీయాల్లో తమ సహజ ప్రత్యర్థులైన కమ్మ సామాజిక వర్గం వారికి వ్యతిరేకంగా పనిచేసే వారే. అంటే వారి ఓట్లు అటు కాంగ్రెస్‌కో, వైసిపికో బదిలీ అవుతాయి తప్ప తెలుగుదేశంకు బదిలీ కావు. అంటే క్షేత్రస్థాయిలో ఉన్న కొద్ది బిజెపి ఓట్లలో ప్రధాన భాగం పొత్తును అనుసరించి బదిలీకాక చెదిరిపోతాయి. ఇతర సామాజిక వర్గాల్లో అనగా బ్రాహ్మణ, వైశ్య లాంటి వర్గాల్లోనూ ఉత్తర భారతం నుండి వచ్చి ఇక్కడ స్థిరపడిన వారిలోనూ ఉండె ఆర్‌ఎస్‌ఎస్, బిజెపి పరివారం ఓట్లే నికరంగా పొత్తుననుసరిస్తాయి. కానీ వీరి శాతం తక్కువ. కనుక మొత్తంగా చూస్తే ఈ పొత్తు వల్ల తెలుగుదేశంకి రాజకీయంగా ఒరిగేదేమీ లేకపోయినా వ్యక్తిగతంగా చంద్రబాబుకు ఆయన కుటుంబానికి లబ్ధిచేకూరుతుంది అనేది స్పష్టం అవుతున్నది. తమతో పొత్తుకు బిజెపి సుముఖత చూపినా వైసిపి నిరాకరించినట్లు తెలుస్తున్నది. ఇప్పటిలా ఎప్పటికీ స్నేహం గా ఉందాం. కానీ పొత్తుగిత్తు జాంతానై అని కుండ బద్దలు కొట్టింది. బిజెపితో పొత్తు ఉంటే ముస్లిం, క్రిస్టియన్ మైనారిటీల ఓట్లు పడవని వైసిపికి స్పష్టంగా తెలుసు. తనకు విశ్వసనీయ ఓటు బ్యాంక్‌గా ఉన్న ఆ వర్గాల కోసం పొత్తుకు వైసిపి నో చెప్పింది. ఇలా వైసిపి నో చెప్పాకే 400 సీట్లు దాటాలనే లక్ష్యంతోనున్న బిజెపి టిడిపితో పొత్తుకు సిద్ధమైంది. మైనారిటీ వర్గాల ఓట్లు దూరమైనా ఫరవాలేదు, రాజకీయంగా నష్టపోయినా ఇబ్బందిలేదు, వ్యక్తిగతంగా తనకు, తన కుటుంబానికి ఎంతో ముఖ్యమని చంద్రబాబు భావించి బిజెపితో పొత్తుకు క్షణం ఆలస్యం చేయకుండా ఓకే అన్నాడు. అయినా బిజెపివారు నాన్చినాన్చి చంద్రబాబు వేచి చూసేలా చేశారు. అయినా చంద్రబాబు సహించి భరించి వారి పిలుపు కోసం ఎదురు చూసి చూసి బిజెపిని ప్రసన్నం చేసుకున్నాడు. దీంతో మైనారిటీ వర్గాల ఓట్లను టిడిపి కోల్పోయినట్లే. ఇది కూటమికి పెద్ద దెబ్బే. అయితే ఆ మేర హిందువుల ఓట్లు తమవైపు మల్లుతాయని వారు భావించి ఉండవచ్చు. కానీ హిందూ మతం పేరుతో ఓట్లు ఒక కూటమికి మల్లే అవకాశం రాష్ట్రంలో ఉందా. వామపక్ష కుల, ఫ్యాక్షన్ ముఠాల ప్రభావంలో రాజకీయాలు నడిచే ఆంధ్రప్రదేశ్‌లో హిందూ మతం పేరుతో ఓట్లు మల్లుతాయనుకోవటం భ్రమే. ఈ పొత్తు వల్ల బిజెపి ఆ రాష్ట్రంలో రాజకీయంగా చాలా నష్టపోతున్నది. లోక్‌సభలో 400కు పైగా సీట్లు సాధించాలన్న తక్షణ ప్రయోజనం యావలో దీర్ఘకాలంలో ఆ రాష్ట్రంలో బలపడే అవకాశాలను చేజేతులారా సమాధి చేసుకున్నది. ఈ ఎన్నికలు అయ్యేంత వరకు బిజెపి వేచి చూసినట్లయితే బాగుండేది. ఎన్నికల్లో ఈసారి తెలుగుదేశం ఓడిపోతే అది చాలా బలహీనపడేది. రాజకీయ శూన్యత ఏర్పడేది. ఆ అవకాశాన్ని చక్కగా ఉపయోగించుకోగలిగితే బిజెపి కచ్చితంగా బలపడేది. జనసేన బిజెపిలో విలీనం అయ్యే అవకాశమూ ఉండేది. కానీ ఒకవేళ ఎన్నికల్లో తెలుగుదేశం గెలిస్తే బిజెపి పరిస్థితి మాత్రం ఎదుగుబొదుగు లేకుండా ఎక్కడవేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉంటుంది. నేడు పోటీ చేసిన స్థానాల్లో కొన్నిటిని బిజెపి గెలుచుకున్నా ఒకరిద్దరు కేంద్రంలో మంత్రులు అవుతారు. రాష్ట్రంలో ఒకరిద్దరు బిజెపి మంత్రులు కావచ్చు. అలాగే కేంద్రంలో టిడిపి ఎంపిలు కూడా ఒకరిద్దరు మంత్రులు అయ్యే అవకాశం ఉంది. కాగా ఈ మొత్తం ఎన్నికల పొత్తులు సీట్ల సర్దుబాట్లలో పిచ్చి పువ్వు అయినది పవన్ కళ్యాణ్. ఎన్నికల అనంతరం జనసేన బిజెపిలో విలీనం కావటమో, ఆంధ్ర రాజకీయ యవనిక నుండి అదృశ్యం కావడమో ఖాయంగా కనిపిస్తున్నది.

# కలెక్టర్ సారో నీటి సమస్య తీర్చండి

- 12లక్షలు తీసుకొని కనీస వసతులు కరువు
- మా పైసలు మాకు ఇయ్యండి లబ్ధిదారుల ఆవేదన
- డబుల్ ఇండ్లలో ఎవరు పాత్రధారులు ఎవరెవరు సూత్రధారులు
- మరుగుదొడ్లు లేవు డ్రైనేజీ వ్యవస్థ లేదు
- బహిరంగ ప్రదేశాలలో కాలకృత్యాలకు మహిళలు
- అగ్ర వ్యక్తం చెందుతున్న స్థానిక లబ్ధిదారులు
- తహసీల్దార్ కు సమస్యలపై విన్నవించిన సిపిఎం పార్టీ బృందం





దేవరకద్ర ప్రతినిధి, మార్చి 14(తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా, మదనాపురం మండల కేంద్రంలో ఇల్లు లేని పేద వాళ్లకు గత బీఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్రూం ఇండ్ల కేటాయించింది. కనీస వసతుల ఏర్పాట్లు కరువయ్యాయని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వెంకట్రములు అన్నారు. ఆయన ఇండ్లను పరిశీలించి సమస్యలపై మాట్లాడుతూ ప్రతి ఇంటికి మరుగుదొడ్డి వసతి కల్పించారు. కానీ మరుగుదొడ్డి నుంచి మలమూత్ర విసర్జనలు బయటకు వెళ్ళడానికి ఏర్పాటు చేసిన పైప్ లైన్ లేదని ఆరోపణలు చేశారు. ఎక్కడికక్కడ



పైప్ లైన్ జామ్ కావడంతో మలం మొత్తం అందులోనే ఉండిపోయి మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇంట్లో ఉన్న మరుగుదొడ్డిలోకి వెళ్లలేక బహిరంగ విసర్జనలకు వెళ్తున్నా మహిళాలు పక్కన బహిరంగ ప్రదేశాలలో కాలకృత్యాలు తీర్చుకోవడానికి వెళు తున్నారని అగ్ర వ్యక్తం చేశారు. ఇటు ఇంట్లో బాత్ రూమ్ వెళ్లలేక, అటు బయటకు వెళ్లే పరిస్థితి లేక నరకయాతన అనుభవిస్తున్నారు లబ్ధిదారులు అని ఆరోపించారు. పేరుకు ఇచ్చినాము అన్నట్లుగా వ్యవహరించిన మండల బిఆర్ఎస్ నాయకులు దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి రెండుసార్లు ఎమ్మెల్యే గా గెలిపించిన ప్రజలు దేవరకద్ర నియోజవర్గ లో ఎక్కడ కూడా అభివృద్ధి జరగలేదని కోరారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో నివసిస్తున ప్రజలు బాత్రూమ్ల ద్వారా వెళ్ళే నీళ్ల కనెక్షన్లు ఇవ్వకపోవడం దారుణమన్నారు. తాగునీటికి అక్కడి వాసులు లబోదిబోమంటుంటే వారిపై స్థానిక అధికారులు కన్నెత్తి చూడకపోవడం పట్ల అంతర్యం ఏంటని మార్చి 7 తారీఖునడు సిపిఐఎం పార్టీ జిల్లా నాయకులు సందర్శించగా, సమస్యల మీద స్థానిక ఉన్న ఎమ్మార్వో అబ్రహాం లింకన్ కి మదనపురం గ్రామ సెక్రెటరీ కి సమస్యను వివరించిన నేటికి అక్కడ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం చాలా బాధాకరంగా అన్నారు. గ్రామపంచాయతీ వాటర్ ట్యాంక్ తుప్పు పట్టి పోయింది అని సెక్రెటరీ చెబుతున్నారు. కనీసం గ్రామపంచాయతీలో నిధులు లేవని చెప్పడం. తుప్పు పట్టిపోయిన ట్యాంకర్ ని మరమ్మతులు చేయించకపోవడం చాలా విడ్డూరంగా ఉందని ఆరోపించారు. సామాన్య ప్రజలకు అన్యాయం జరుగుతుందనీ ప్రశ్నించారు. ఇప్పటికైనా జిల్లా అదికారులు డబల్ బెడ్ రూమ్ ఇండ్లను సందర్శించి వసతుల ఏర్పాట్లను కల్పించాలని స్థానిక తహశీల్దార్ అబ్రహాం లింకన్ కు వివరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వెంకట్రాములు, నాయకులు కోటకొండ చెన్నయ్య, వెంకటేష్, చిరంజీవి, మొగిలి, సత్యనారాయణ, విష్ణు, ఇండ్ల వాసులు, తదితరులు పాల్గొన్నారు.

## యాదాద్రి ఆలయ ఇంఛార్జి ఈవో రామకృష్ణ రావు పై వేటు

**– నూతన ఆలయ ఈవోగా భాస్కర్ రావు నియామకం**



నూతన ఈవో భాస్కర్ రావు

యాదాద్రి, మార్చి 14(తీన్మార్ న్యూస్): యాదాద్రి ఆలయ ఈవో రామకృష్ణ రావుపై ప్రభుత్వం బదిలీ వేటువేసింది. సీఎం రేవంత్ రెడ్డి పర్యటనలో ఆలయ ఈవో రామకృష్ణ ప్రొటోకాల్ పాటించలేదన్న ఆరోపణలతో దేవాదాయ ధర్మాదాయ శాఖ బదిలీ చేసింది. డిప్యూటీ సీఎం భట్టి విక్ర మార్క పట్ల అమర్యాదగా వ్యవహరించడంతో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. వేద పండితులు ఆశీర్వచనం ఇచ్చే సమ యంలో మిగతా మంత్రుల కంటే కాస్త తక్కువ ఎత్తున్న స్టూల్‌పై డిప్యూటీ సీఎంను కూర్చోబెట్టారు. దీంతో ఉపముఖ్యమంత్రికి అవమానం అంటూ పెద్ద ఎత్తున దుమారం రేపింది. ఇదే అంశంపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సైతం స్పందించారు. అవమానం లాంటిది ఏమీ లేదని, తానే కింద కూర్చున్నానని చెప్పుకొచ్చారు. అయినా నష్ట నివారణ చర్యల్లో భాగంగా ఆలయ ఈవోపై చర్యలు తీసుకున్నారు. యాదాద్రి ఈవోగా భాస్కర్ రావును నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

## ఢిల్లీ మెట్రో ఫేజ్ 4కు శంకుస్థాపన చేసిన ప్రధాని




ఢిల్లీ :ఢిల్లీ మెట్రో ఫేజ్ 4కు గురువారం ప్రధాని మోడీ శంకుస్థాపన చేశారు. ఢిల్లీలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియానికి చేరుకున్న ఆయన మెట్రో పనుల ప్రారంభానికి శంకుస్థాపన చేశారు.

అనంతరం ప్రధానమంత్రి స్వనిధి పథకం లబ్ధిదారులను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. ఢిల్లీకి చెందిన 5 వేల మంది ఎస్వీలతో సహా లక్ష మంది వీధి వ్యాపారులకు (ఎస్‌వీ) పథకం కింద రుణాలు పంపిణీ చేయనున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఢిల్లీ మెట్రో 4వ దశకు సంబంధించిన రెండు అదనపు కారిడార్లకు ప్రధాని శంకుస్థాపన చేశారు. కొత్త కారిడార్లు ఇందర్‌లోక్ నుంచి ఇంద్రప్రస్థ వరకు.. లజపత్ నగర్ నుంచి సాకేత్ జి బ్లాక్‌కు అనుసంధానం చేయబడతాయి. దాదాపు 20 కిలోమీటర్ల మేర ఈ మెట్రో నిర్మాణం జరగనుంది. దీని ద్వారా కనెక్టివిటీ సుగమం అయితే ట్రాఫిక్ కష్టాలు తీరనున్నాయి. ప్రధాని మోడీ దేశ వ్యాప్తంగా ఆయా రాష్ట్రాల్లో పర్యటిస్తున్నారు. పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించడంతో పాటు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేస్తున్నారు. అలాగే ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు ప్రజలకు తాయిలాలు కూడా ప్రకటించారు. ఇటీవల మహిళల కోసం వంట గ్యాస్ రూ.100 తగ్గించారు. అలాగే సీఏఏ చట్టాన్ని అమల్లోకి తీసుకొచ్చారు. ఇదిలా ఉంటే త్వరలోనే సార్వత్రిక ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానుంది. గురువారం ఎన్నికల సంఘంలోకి ఇద్దరు అధికారులు కొత్తగా నియామకం జరిగింది. నోటిఫికేషన్ విడుదలకు ఎన్నికల సంఘం సిద్ధపడుతోంది. ఏ క్షణములోనైనా నోటిఫికేషన్ విడుదలయ్యే అవకాశం ఉంది.

## రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు హర్షణీయం

**– ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపిన**
**– రెడ్డి సంక్షేమ సంఘం జిల్లా నల్ల వెంకట్ రెడ్డి**



భువనగిరి జిల్లా ప్రతినిధి, మార్చి 14(తీన్మార్ న్యూస్): రెడ్డి కార్పొరేషన్ ను ఏర్పాటు చేయడం హర్షణీయం అని రెడ్డి సంక్షేమ సంఘం భువనగిరి జిల్లా అధ్యక్షులు నల్ల వెంకట్ రెడ్డి అన్నారు. తెలంగాణ రెడ్డి సంక్షేమ సంఘం రెడ్ల చిరకాల కోరిక రెడ్డి కార్పొరేషన్ రెడ్డి కార్పొరేషన్ రెడ్ల సమరభేరి మీటింగ్ కి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆనాటి తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి మాట్లాడుతూ మన అధికారంలోకి వచ్చిన తర్వాత రెడ్డి కార్పొరేషన్ తక్షణమే చేసుకుందాం అని పెద్ద సమరభేరి మీటింగ్ లో వాగ్దానం చేశారు. ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ అంగాలలో రెడ్డి కార్పొరేషన్ ఇచ్చినందుకు ముఖ్యమంత్రి, రోడ్డు రవాణా శాఖ మాత్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి ధన్యవాదాలు తెలిపారు. ఆనాడు సమరభేరి మీటింగ్ లో మన ప్రభుత్వం రాగానే రెడ్డి కార్పొరేషన్ చేద్దామని మాట ఇచ్చినారు ఇచ్చిన మాట ప్రకారం రెడ్డి కార్పొరేషన్ చేసినందుకు వారికి కూడా తెలంగాణ రెడ్డి సంక్షేమ సంఘం తరఫున ధన్యవాదాలు తెలియజేశారు.

## అన్ని కులాల, అన్ని వర్గాలకు కార్పొరేషన్ ఏర్పాటు చేయడం హర్షణీయం

**– కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పున్న రమేష్**



రామన్నపేట, మార్చి 14(తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలోని అన్ని కులాల, అన్ని వర్గాలకు రాష్ట్ర ప్రభుత్వం కార్పొరేషన్ ఏర్పాటు చేయడం హర్షణీయం అని అ వర్గాలు, ఆ కులాలు, ఆ వృత్తులు ఆర్థిక పరిపుష్టమవుతాయని కాంగ్రెస్ సీనియర్ నాయకులు పున్న రమేష్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రజాస్వామ్యబద్ధంగా సకల జనులకు న్యాయం చేసే పార్టీ కాంగ్రెస్ పార్టీనే నని ఆయన అన్నారు. 16 కులాలకు కార్పొరేషన్ ఏర్పాటు అభినందనీయమన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 16 కులాలకు కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఇవ్వడంలో మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తంకుమార్ రెడ్డి, దానికి ఎమ్మెల్యే వేముల వీరేశం కృషి గొప్పదన్నారు. గత పాలకులు చేనేత అభివృద్ధి కోసం, సంక్షేమం కోసం విన్నవించడానికి కూడా ఇవ్వలేదని, పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కొద్దిరోజుల్లోనే గొప్ప నిర్ణయం తీసుకోవడం అభినందనీయమని అన్నారు. ఈ కార్పొరేషన్ ద్వారా తెలంగాణ రాష్ట్రంలో ఉన్న సుమారు 30 లక్షల మంది పద్మశాలీలకు బతుకుపై ఒక భరోసా ఏర్పడుతుందన్నారు. ఆయన వెంట వెల్లంకి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఐటిపాముల పెద్దులు, నాయకులు సంగిశెట్టి సుదర్శన్, కొంగరి జానయ్య, మిర్యాల భాస్కర్, వనం పురుషోత్తం, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఏర్పాటు

హైదరాబాద్: రాష్ట్రంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ(ఏఏపీసీ)లను ప్రభుత్వం ఏర్పాటు చేయనుంది. పాఠశాలల నిర్వహణ బాధ్యతలను స్వయం సహాయక బృందాల (ఎస్‌హెచ్‌జీ)కు అప్పగించింది. ఈ మేరకు విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం బుధవారం ఉత్తర్వులు విడుదల చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులను మెరుగుపర్చడమే కాకుండా వాటిలో చదివే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యమని తెలిపారు. విద్యాశాఖపై ప్రత్యేక దృష్టిసారించామని పేర్కొన్నారు. అందులో భాగంగానే అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలను ఏర్పాటు చేసి, వాటిద్వారా బడులను బలోపేతం చేస్తామని వివరించారు. అన్ని పాఠశాలల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపర్చాలనీ, ఆ పనులను పర్యవేక్షించాలనీ, బడులను బలోపేతం చేసేందుకు ఆ కమిటీల సేవలను వినియోగించుకుంటామని తెలిపారు. బాలికలకు మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టాలని పేర్కొన్నారు. విద్యార్థులకు తాగునీటి సౌకర్యం, తరగతి గదుల్లో విద్యుత్ సౌకర్యం, పాఠశాలల్లో పారిశుద్ధ్యం నిర్వహణ వంటి పనులను ఆ కమిటీలు పర్యవేక్షిస్తాయని వివరించారు. భారీ, చిన్న తరహా మరమ్మత్తులు చేపట్టాలని సూచించారు. విద్యుత్ బిల్లులను తగ్గించడం కోసం సోలార్ ప్యానెళ్ల ఏర్పాటు, యూనిఫారాలను కుట్టడం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుంటాయని తెలిపారు. ఎస్‌హెచ్‌జీ సభ్యులతో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలను ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. గ్రామసంఘం/ఫెడరేషన్ ప్రాంత స్థాయి అధ్యక్షులు ఆ కమిటీలకు అధ్యక్షులుగా, ఆ పాఠశాల హెచ్‌ఎం సభ్యకార్యదర్శిగా వ్యవహరిస్తారని వివరించారు. మధ్యాహ్న భోజన పథకాన్ని పర్యవేక్షించడంతోపాటు పాఠశాల నిర్వహణ బాధ్యత పూర్తిగా అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలే చూస్తాయని పేర్కొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

**– వైశ్య కార్పొరేషన్ ప్రకటించడం శుభ పరిణామం**
**– రామన్నపేట ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో కార్యక్రమం**



రామన్నపేట, మార్చి 14(తీన్మార్ న్యూస్): వైశ్య కార్పొరేషన్ ఏర్పాటు శుభ పరిణామం అని, రామన్నపేట మండల కేంద్రంలో ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు ఉప్పు ఈశ్వరయ్య ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు కొంపల్లి సురేష్, కొంపల్లి విజయానందం, రామిని రమేష్, తమ్మిశెట్టి సందీప్, కొత్తమాసు నవీన్ కుమార్, శ్రీనివాస్, కొంపల్లి నర్సింహా, శీలా నాగభూషణం, కొంపల్లి వెంకటేష్, పల్లేర్ల శ్రీనివాస్, బెలిదే విజయ్ కుమార్, ఉప్పు ప్రకాష్, కామిశేట్టి రాధ కృష్ణ, శివకోటి నాగయ్య, డి.జానకి రాములు, కొనితాల సంతోష్, ఉప్పు శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# జనసేన పార్టీ 11వ సం" ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

**– హుజూర్నగర్ జనసేన పార్టీ ఇంచార్జ్ సరికొప్పుల నాగేశ్వరరావు**

నేరేడుచర్ల, మార్చి 14(తీన్మార్ న్యూస్): హుజూర్నగర్ నియోజకవర్గం నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలో జనసేన పార్టీ ఇంచార్జ్ సరికొప్పుల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జనసేన పార్టీ 11 ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జనసేన పార్టీ ప్రస్థానం పది సంవత్సరాలు పూర్తి చేసుకుని 11వ సంవత్సరంలో అడుగు పెడుతున్న సందర్భంగా స్థానిక పార్టీ కార్యాలయం నందు జనసేన జెండా ఆవిష్కరించి, కేక్ కట్ చేసి, స్థానికులకు పండ్లు పంపిణీ చేశారు. సరికొప్పుల నాగేశ్వరావు మాట్లాడుతూ రాబోయే ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో జనసేన కూటమి కచ్చితంగా ప్రభుత్వం స్థాపిస్తుందనీ అన్నారు. నీతి, నిజాయితీ కలిగిన నాయకుడు పవన్ కళ్యాణ్ అని, 10 సంవత్సరాల నుంచి పార్టీని కష్టపడి ముందుకి తీసుకెళుతున్నారు. రాబోయే రోజుల్లో మంచి ఫలితాలు వస్తాయని ఆశిస్తున్నాం జనసేన




జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో కొమ్మరాజు శ్రీను, నాగచారీ, వాసు నాయుడు, అనిల్ నాయుడు, రాకేష్, పవన్ కళ్యాణ్, అంజి, యశ్వంత్, జన సైనికులు, తదితరులు పాల్గొన్నారు.

# మార్చి 30న రామన్నపేట ఎంపిపి పై అవిశ్వాసం

**– సభ్యులందరికీ నోటీసులు అందజేత**

రామన్నపేట, మార్చి 14(తీన్మార్ న్యూస్): రామన్నపేట ఎంపీపీ కన్నెబోయిన జ్యోతి పై అవిశ్వాసాన్ని ప్రకటిస్తూ మండలంలోని కాంగ్రెస్, సిపిఎం పార్టీకి చెందిన పది మంది ఎంపీటీసీ సభ్యులు జనవరి 4న చౌటుప్పల్ ఆర్డీవో జగన్నాథ రావు కు వినతి పత్రం అందజేశారు. పంచాయతీ రాజ్ చట్టం-2018 (చట్టం నెం.5 2018)లోని సెక్షన్ 263లోని సబ్-సెక్షన్ (1) పైన పేర్కొన్న చట్టంలోని నిబంధనల ప్రకారం, 27.01.2024న ఉదయం 11.00 గంటలకు మండల ప్రజా పరిషత్ సమావేశం రామన్నపేట మండలం, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించాల్సి ఉండగా ఎంపీపీ జ్యోతి హైకోర్టును ఆశ్రయించి రిట్ పిటిషన్ దాఖలు చేయగా, 2024 నెం.713 ను అనుసరించి న్యాయస్థానం 23.01.2024న మధ్యంతర స్టే ఆర్డర్‌ను మంజూరు చేసింది. తదుపరి ఇరువురి తరుపు న్యాయవాదుల వాదనలు విన్న హైకోర్టు 12.03.2024న ఎంపిపి వేసిన రిట్ పిటిషన్‌ను కొట్టేసింది. ఈ నెల మార్చి 30న ఉదయం 11.00 గంటలకు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల ప్రజా పరిషత్ సమావేశాన్ని నిర్వహించి ఎంపిపి బలనిరూపణ చేసుకోవాలని మండలంలోని ఎంపిటిసి సభ్యులకు ఆర్డీవో నోటీసులు అందజేశారు.


FORM-V

Encl: 1. Form-II Notice Copy.
Copy of the Motion proposed.

# జెకర్యాస్ స్కూల్ లో పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం





రాజాపేట, మార్చి 14(తీన్మార్ న్యూస్): మండలంలోని జాల గ్రామంలోని సెయింట్ జకార్యస్ హై స్కూల్ ఇంగ్లీష్ మీడియం ప్రిన్సిపాల్ వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం పదోవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాఠశాల కరస్పాండెంట్ బిషప్ జాన్ గొల్లపల్లి, డైరెక్టర్ తిమోతీ జాన్ గొల్లపల్లి లు హాజరయ్యారు. సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు పదవ తరగతిలో నూరు శాతం ఉత్తీర్ణత 10 జిపిఏ. సాధించేందుకు నిర్దేశిత ప్రణాళికలను అనుసరించాలని అన్నారు. పది ఫలితాలు విద్యార్థి భవితను దిశా నిర్దేశం చేస్తాయని విద్యార్థి సమగ్ర అభివృద్ధికి సూచికగా నిలుస్తాయని అన్నారు. ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు సంయుక్తంగా మాట్లాడుతూ లక్ష్యం సాధించడానికి ఏకాగ్రత అవసరమని ఇష్టపడి చదివి పాఠశాలకు ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలన్నారు. అనంతరం విద్యార్థులకు ఎగ్జామ్ పాడ్స్, పెన్స్, స్కేల్ బహుమతిగా అందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వెంకటరెడ్డి, ఉపాధ్యాయులు భగత్ సింగ్, యాకూబ్, బాలచందర్, శ్రీను, కృష్ణబాయి, ఉపేంద్ర, శ్రీనివాసులు రాధిక, సహని, కళ్యాణి, శైలజ, భాగ్యలత, అశోక్, విద్యార్థులు పాల్గొన్నారు.

# పదవ తరగతి విద్యార్థులకి వీడ్కోలు సమావేశం

**– ముఖ్య అతిథులుగా రామన్నపేట సిఐ, ఎస్ఐ**

**– విద్యార్థులకి పరీక్ష ప్యాడ్, పెన్నులు పంపిణి**

రామన్నపేట, మార్చి 14(తీన్మార్ న్యూస్): మండలంలోని సిరిపురం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రామన్నపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎన్.వెంకటేశ్వర్లు, సబ్ ఇన్స్పెక్టర్ పి.మల్లయ్య హాజరయ్యారు. పదవ తరగతి విద్యార్థులు భయపడకుండా పరీక్షలు మంచిగా వ్రాయాలని అన్నారు. సింగిల్ విండో వైస్ చైర్మన్ అంబటి ఉపేంద్ర రవీందర్ రెడ్డి, మాజీ వార్డు సభ్యుడు కోనూరు ముత్తయ్య లో సమకూర్చిన పరీక్ష సామాగ్రి





అయినటువంటి ఎగ్జామ్ ప్యాడ్, పెన్నులు విద్యార్థులకు అందజేసి ఆల్ ది బెస్ట్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జెల్లా కుమారస్వామి, స్థానిక ఎంపీటీసీ బడుగు రమేష్, మాజీ సర్పంచ్ అప్పం లక్ష్మీ నర్సు, మాజీ ఉప సర్పంచ్ శ్రావణ్ రెడ్డి, కూనూరు ముత్తయ్య, అంబటి రవీందర్ రెడ్డి, మాజీ హెడ్మాస్టర్ గోవర్ధనాచారి, సిరిగిరెడ్డి నర్సిరెడ్డి, బండ శ్రీనివాస్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయ బృందం, పదవ తరగతి విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ చెప్పి సాంస్కృతిక కార్యక్రమాలతో విజయవంతంగా నిర్వహించారు.

# మాదిగ హక్కుల దండోరా వర్ధన్నపేట మండల కమిటీ ఎన్నిక

**– మండల అధ్యక్షులు గా తుమ్మల కూమర స్వామి**

**– ప్రధాన కార్యదర్శి గా తూల్ల సంపత్**

వర్ధన్నపేట, మార్చి 14(తీన్మార్ న్యూస్): మాదిగ హక్కుల దండోరా వర్ధన్నపేట మండల కమిటీని ఎన్నుకున్నారు. గురువారం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు గనిపాక ప్రదీప్ మాదిగ అధ్వర్యంలో వరంగల్ జిల్లా, వర్ధన్నపేట్ మండల అధ్యక్షులు గా తుమ్మల కుమార స్వామి, మండల ప్రధాన కార్యదర్శి గా తూల్ల సంపత్ లను ఎన్నుకున్నారు. అనంతరం వారికి నియామక పత్రాలు అందజేశారు. అనంతరం ఎనికైన నూతన కమిటీ కి జిల్లా అధ్యక్షులు శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ మాదిగ హక్కులు, ఆత్మ గౌరవం, అభివృద్ధి కోసం పోరాటం చేయాలని ప్రదీప్ పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో తుమ్మల రాజు, కొండేటి బాలకృష్ణ,



తుమ్మల శోభన్ బాబు, జలగం ప్రసాద్, కొండేటి రాంబాబు, చల్లా కనకయ్య, కందిక సారయ్య, అయితే ఎల్లయ్య, బిర్రు వెంకన్న, దాసరి వీరన్న, తుమ్మల కొమురయ్య, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం చిత్రపటానికి పాలభిషేకం

రాజాపేట, మార్చి 14(తీన్మార్ న్యూస్): ఆర్యవైశ్యుల చిరకాల స్వప్నం కార్పొరేషన్ ఏర్పాటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించడంతో సంతోషంగా ఉందని తెలుపుచూ గురువారం రాజపేట మండల కేంద్రంలో మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. రాజపేటలోని జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహము వద్ద ఈ కార్యక్రమం నిర్వహించారు. మొదటగా జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి రాజపేట మండల ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి ఉప్పల సిద్ధి లింగం పూలమాలవేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. వైశ్య కార్పొరేషన్ ఏర్పాటు పట్ల హర్షం వ్యక్తం చేశారు. మాసభ ఆర్యవైశ్య మహిళా విభాగం కోశాధికారి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ అధికార ప్రతినిధి కల్వ సుజాత పట్టుదల, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కృషి వల్ల కార్పొరేషన్ ఏర్పాటు జరిగిందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ అధికార ప్రతినిధి కల్వ సుజాతల ఫోటోలకు రాజపేట మండల ఆర్యవైశ్యులు పాలతో అభిషేకం చేశారు. కృతజ్ఞతలు చెప్పారు. కార్పొరేషన్ ఏర్పాటుతోపాటు ఆర్యవైశ్యుల సంక్షేమం, రాజకీయంగా ప్రత్యేక ప్రాధాన్యతలు అందిస్తూ పూర్తి ప్రోత్సాహం అందిస్తానని బీర్ల ఐలయ్య హామీ ఇవ్వడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. కల్వ సుజాత నాయకత్వంలో ఆర్యవైశ్య సంఘం ముందుకు సాగనుందని అన్నారు.

రాజపేట మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఉప్పల రమేష్, ప్రధాన కార్యదర్శి ఉప్పల సిద్ధిలింగం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాజపేట పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు, తాజా



మాజీ ఉపసర్పంచ్ బెజగం రాజేశ్వర్, బిజ్జాల వెంకట్ లింగం, ఇమ్మడి శ్రీనివాసులు, మొలుగు సోమలింగం, నంగునూరు రాజేశ్వర్, గుండ్ల పెంటయ్య, అత్త వెల్లి శ్రీకాంత్, బుస్సా వెంకటేశం, పెద్ది సంతోష్ కుమార్, మార్త జగదీశ్వర్, ఇమ్మడి శ్రీనివాసులు, బెజగం నాగభూషణం, ఉప్పల శ్రీనివాసులు, గంగిశెట్టి రాజు, పుల్లూరు శ్రీనివాసులు, రాజంపేట మండల యువజన విభాగం అధ్యక్షులు నంగునూరు రాజు, నాళ్ల శేఖర్, బెజిగం శ్రీనివాసులు, బుడమ సత్యనారాయణ, నంగునూరు సోమయ్య, మొలుగు చంద్రం తదితరులు పాల్గొన్నారు. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పాలాభిషేకం చేయడం పట్ల రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్, కిసాన్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుడిగ పెంటయ్య గౌడ్, యువజన విభాగం నాయకులు బల్లయాదేశ్, నమిల కేదారి, ఆడేపు శ్రీశైలం, రాజపేట పట్టణ అధ్యక్షులు ఐరెని నవీన్ కుమార్, తదితరులు సంతోషం వ్యక్తం చేశారు. ఆర్యవైశ్యుల క్షేమం కోరుతూ వారికి ప్రభుత్వ పథకాలు అందేలా చూస్తున్నది కేవలం కాంగ్రెస్ ప్రభుత్వమేనన్నారు.

# షాపింగ్ కాంప్లెక్స్ లో నూతన భవనాలను ప్రారంభించిన, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

***– యాదగిరిగుట్ట ఆలయ నగరిలో నూతన షాపింగ్ కాంప్లెక్స్ భవన సముదాయాల గృహప్రవేశం***

యాదగిరిగుట్ట, మార్చి 14(తీన్మార్ న్యూస్):గురువారం నాడు ఉదయం ఎనిమిది గంటల 30 నిమిషాలకు యాదగిరిగుట్ట రోడ్డు విస్తరణలో భాగంగా షాప్ లు మరియు ఇల్లు కోల్పోయిన వారికి ప్రభుత్వం నూతనంగా నిర్మించి ఇచ్చిన వాణిజ్య సముదాయలోకి వర్తక సంఘం కొండ కింద సంఘము ఆధ్వర్యంలో యాదగిరిగుట్ట టెంపుల్ డెవలప్మెంట్ అథారిటీ ఈ ఈ వెంకటేశ్వర్ రెడ్డి ఏఈ శ్రీనివాస్, సునీల్ ల సమక్షంలో ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య చే రిబ్బన్ కట్ చేసి నూతన గృహప్రవేశం జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ మన యాదగిరి లక్ష్మీ నరసింహా స్వామి ఆశీస్సులతో ఈ వాణిజ్య సముదాయంలో వ్యాపారం దినదిన అభివృద్ధి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వర్తక సంఘము కొండకింద సంఘం అధ్యక్షులు గుండ్లపల్లి భరత్ గౌడ్, యాదగిరిగుట్ట మున్సిపల్ చైర్మన్ సుధా హేమేందర్, మున్సిపల్ కౌన్సిలర్లు, సంఘం



గౌరవ సలహాదారులు డాక్టర్ గిరిధర్, తాళ్లపల్లి నాగరాజు, నల్ల వెంకటరెడ్డి, ఆకుల రవి, సంఘ ప్రధాన కార్యదర్శి కైరం కొండ సుధీర్, గౌలికర్ భాను ప్రకాష్, కోశాధికారి కోడూరు నరసింహ రాజు, సంఘ ఉపాధ్యక్షులు మిట్ట రామచందర్ గుండ్లపల్లి వంశీ గొర్ల జ్యోతి, మరియు కార్యవర్గ సభ్యులు వాణిజ్య సముదాయాల లబ్ధిదారులు పాల్గొన్నారు.

# పద్మశాలి కార్పొరేషన్ ఏర్పాటుపై హర్షణీయం

**– ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు**

**– సహకరించిన మంత్రి వర్గానికి ధన్యవాదాలు**



రామన్నపేట, మార్చి 14(తీన్మార్ న్యూస్): పద్మశాలీల సంక్షేమం మరియు అభివృద్ధి కొరకు ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ సమావేశంలో పద్మశాలి కార్పొరేషన్ ఏర్పాటుపై పద్మశాలీలు హర్షణీయం అని పద్మశాలి యువజన సంఘం నాయకులు పున్న అమరేందర్, అప్పం గోయెల్ అన్నారు. ఇప్పటి వరకు ఉన్న కార్పొరేషన్లు కేవలం చేనేత ఆధారంగా ఉన్న పద్మశాలి మరియు చేనేత కుటుంబాలకి మాత్రమే అందుబాటులో ఉండేవి. పద్మశాలి జనాభాలో అత్యధిక శాతం వృత్తి వెలువల ఉన్నారు. వారి సంక్షేమం మరియు అభివృద్ధి కోసం వలు చర్యలు తీసుకోవలసిందిగా గత ప్రభుత్వాలను అభ్యర్థిస్తూ వచ్చాం. ఈరోజు రాష్ట్ర ప్రభుత్వం వృత్తి వెలుపల ఉన్న పద్మశాలీల ఆర్థిక మరియు సామాజిక అభివృద్ధి కొరకు పద్మశాలి కార్పొరేషన్ ఏర్పాటు చేయడం అభినందనీయమ న్నారు. ఈ కార్పొరేషన్ ద్వారా తెలంగాణ రాష్ట్రంలో ఉన్న సుమారు 30 లక్షల మంది పద్మశాలీలకు ఒక భరోసగా పని చేస్తుందనే విశ్వాసాన్ని వ్యక్తం చేశారు.

పద్మశాలి కార్పొరేషన్ పద్మశాలి కుల బంధువులకి మరియు ప్రభుత్వానికి అనుసంధానంగా పనిచేస్తూ పద్మశాలి సమాజంలో అత్యంత వెనుకబడిన వారికి వెన్నుదన్నుగా నిలవాలని ఆశించారు. పద్మశాలి కార్పొరేషన్ ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మరియు సహకరించిన మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ లకు ధన్యవాదాలు తెలియజేశారు.

# ఏ పథకాలైన లబ్ధిదారులకు అందజేయడంలో ఆలస్యం చెయ్యొద్దు

**– రామన్నపేట లో కళ్యాణ లక్ష్మి, షాది మూబారక్ చెక్కుల పంపిణీ**

**– హాజరైన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం**



రామన్నపేట, మార్చి 14(తీన్మార్ న్యూస్): ఏ పథకాలైన లబ్ధిదారులకు అందజేయడం లో ఆలస్యం చేయ్యద్దని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. గురువారం రామన్నపేట మండలంలో ప్రజాపరిషత్ కార్యాలయంలో లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాది మూబారక్ చెక్కులు పంపిణి కార్యక్రమానికి హాజరైన సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజాపాలన నడుస్తుందనీ ఎన్నికల హామీలలో బాగంగా 6 హామీల్లో 4 హామీలు ఇప్పటికే అమలులోకి వచ్చియని మిగిలిన 2 హామీలతో పాటు ముఖ్యమంత్రి మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేయనున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ లాల్ బహుదూర్, ఎంపీడీవో భూక్య యాకూబ్ నాయక్, వైస్ ఎంపీపీ నాగటి



ఉపేందర్, ఎంపీటీసీలు మాదూరి జ్యోతి, పూస బాలమణి, గోగు పద్మ, గాదె పారిజాత, వనం హర్షిని, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, నాయకులు కూనురు సాయికుమార్ గౌడ్, జినుకల ప్రభాకర్, గంగుల వెంకట రాజిరెడ్డి, గంగుల కృష్ణారెడ్డి, బత్తుల కృష్ణ గౌడ్, గుత్తా నర్సింహారెడ్డి, ఎండి అక్రమ్, వివిధ గ్రామాల మాజీ సర్పంచ్ లు, పంచాయితీ కార్యదర్శులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు, పాల్గొన్నారు.



# పోషణ అభియాన్ ప్రాముఖ్యత అవగాహన

**- చిరుధాన్యాల ప్రాముఖ్యత పై అవగాహన అంగన్వాడి**

గరిడేపల్లి, మార్చి 14(తీన్మార్ న్యూస్): గరిడేపల్లి మండలం పొనుగోడు గ్రామం అంగన్వాడి 5 సెంటర్ లో మరియు నేరేడుచర్ల మండలం దిర్శించర్ల గ్రామం అంగన్వాడి 3సెంటర్ లో పోషణ్ అభియాన్ పోషణ మాసంలో భాగంగా చిరుధాన్యాల ప్రాముఖ్యతపై బాలింతలు తల్లులకు పిల్లలకు గ్రామ ప్రజలకు ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అవగాహన మరియు గర్భిణీ స్త్రీలకు సలహాలు తల్లులకు పిల్లలకు పోషణ మరియు ఆహార





పదార్థాల అవగాహన ప్రతి ఒక్కరు ఆరోగ్యం పై అవగాహన బాలలు కు చిరుధాన్యాల బలమైన ఆహారాన్ని అందించాలని సరైన నీరు ఆహారం గాలి ఉండే విధంగా పరిశుభ్రం వాతావరంలో ఉండే విధంగా అవగాహన తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం పొనుగోడు అంగన్వాడి టీచర్ కటికం ఉమా, ఆయమ్మ నందిపాటి అరుణ, దర్శించర్ల ఆశ వర్కర్ శోభ అంగన్వాడి టీచర్ ఎలిజ బెత్, టీవీ రమణ, వి చంద్రకళ, బాలింతలు, మరియు పిల్లలు వారి తల్లులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వీడ్కోలు సమావేశం





టెక్మాల్, మార్చి 14(తీన్మార్ న్యూస): పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు పార్టీని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బొడ్మట్పల్లి లో గురువారం ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయు రాలు సుజాత మాట్లాడుతూ పదవ తరగతి చదువు భవిష్యత్తుకు పునాది లాంటిదని మరింత చదువుకొని భవిష్యత్తులో ఉన్నతస్థాయికి ఎదగాలని సూచించారు. అనంతరం పదవ తరగతి విద్యార్థులకు వార్షిక పరీక్ష హాల్ టికెట్లు పంపిణీ చేశారు. ఉల్లాసంగా ఉత్సాహంగా విద్యార్థులు అలరించిన నృత్య ప్రదర్శనలు ఆటపాటలతో పాఠశాల ప్రాంగణం సందడిగా మారింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పిచ్చయ్య, రాజేశ్వరి, శివశంకర్, ఇందిరా, అర్చన, రాణి, రాధిక, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు

**- పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభం చేసిన**
**- రాష్ట్ర ఐటి,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీదర్ బాబు**

మల్హర్ రావు.అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా అధికారులు చూడాలని తెలంగాణ రాష్ట్ర ఐటి,పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీదర్ బాబు అన్నారు.బుధవారం మండలంలోని మల్లారం గ్రామంలో రూ.20 లక్షలతో నిర్మించనున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి, తాడిచర్ల గ్రామంలోని ఆర్ అండ్ ఆర్ కాలనీలో రూ.16 లక్షల రూపాయలతో నిర్మించనున్న అంగన్వాడీ కేంద్రానికి, రూ.4 కోట్లతో నిర్మించనున్న విద్యుద్దీకరణ పనులకు, తాడిచర్ల నుండి గోపాలపూర్ వరకు రూ.40 లక్షలతో చేపట్టిన రహదారి నిర్మాణ పనులకు, రూ.23 లక్షలతో నిర్మించనున్న అంతర్గత రహదారి నిర్మాణ పనులు, రూ.30 లక్షల 20 వెలతో చేపల విక్రయ 9 మంది లబ్ధిదారులకు ట్రాలీ ఆటోలు, రూ.19.50 లక్షలతో వైద్యాధికారి విశ్రాంతి భవనం, రూ.25 లక్షలతో గ్రంధాలయం తదితర వాటికి శంకుస్థాపన,ప్రారంభోత్సవం చేశారు. అనంతరం జిల్లా, మండల స్థాయి అధికారులతో ఏర్పాటు చేసిన రివ్యూ సమావేశంలో మంత్రి మాట్లాడారు గృహజోతి పతకంలో జీరో కరెంట్ బిల్లులపై, రూ.గ్యాస్ పై అరా తీశారు.అర్హులైన అందరికి విద్యుత్ జీరో బిల్లులు వచ్చేలా చూడాలని విద్యుత్ అధికారులను



ఆదేశించారు. మారుమూల ప్రాంతాలు ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తున్నట్లుగా తెలిపారు.ప్రభుత్వం అధికారం రాగానే రూ.5 లక్షల రూపాయల ఆరోగ్య శ్రీ పథకాన్ని రూ.10 లక్షలు రూపాయలకు పెంచి కార్పొరేట్ వైద్య సేవలు అందిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. వేసవిలో మంచినీటి సమస్య రాకుండా తగు చర్యలు చేపట్టాలని ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. రానున్న వర్షాకాలం వరకు ఎలాంటి మంచినీటి సమస్య రాకుండా అధికారులు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు.మంచినీటి సమస్య వస్తే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా,ఎంపిపి మల్హర్ రావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు

# త్రాగునీటి సమస్యను పరిష్కరించుకున్నగ్రామస్తులు

గోవిందరావుపేట: త్రాగునీటి సమస్యను గ్రామస్తులు పంచాయతీ అధికారులతో కలిసి రాగవ పట్నం గ్రామంలో పరిష్కరించుకోవడం జరిగింది. మంచినీటి వారోత్సవాల సందర్భముగా గ్రామములోని దయ్యాల వాగు నందు గల ఫిల్టర్ నుండి మంచి నీరు రాకపోవడంతో గ్రామపంచాయతీ కార్యదర్శి రంజిత్ కుమార్ మరియు గ్రామములోని పెద్దలు అందరూ కలిసి దయ్యాలవాగులో గల ఫిల్టర్ ని తీసి మరొక చోటికి వేయడంతో మంచినీటి సరఫరా సక్రమంగా కొనసాగుతుంది.దీనితో గ్రామంలో వేసవి దృష్ట్యా సకాలములో మంచినీరు అందించినందుకు గాను గ్రామ పంచాయతీ వారిని మరియు సహకరించిన గ్రామపెద్దలకు గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో పంచాయతీ



బిల్ కలెక్టర్ హబీబ్ ఖాన్ గ్రామపెద్దలు గొంది మొగిలి, తుమ్మల వెంకట రమణ, చిడం సాంబయ్య,మధు మరియు గ్రామపంచాయతీ సిబ్బంది గింది రాజయ్య పాల్గొన్నారు.

# సెక్రెటరీనీ సన్మానించిన ప్రజాప్రనిధులు

రామగిరి : రామగిరి మండలంలోని పన్నూర్ గ్రామపంచాయతీ బదిలీపై సుందిళ్ల నుండి వచ్చిన కార్యదర్శి సరితను ఎంపీటీసీ చిందం మహేష్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించడం జరిగింది. అలాగే ఇక్కడ పని చేసిన పూరెల్లి ఆకాష్ గౌడ్ ను సుందిళ్లకు బదిలీ చేశారు సన్మానించిన వారిలో మాజీ ఎంపీటీసీ ముస్త్యాల శ్రీనివాస్, తాటి సతీష్,గంధం శ్యామ్,సిద్ధం రామనారాయణ,పెరుమాండ్ల శ్రావణ్, పంజల రాకేష్,పల్లె మనిదీప్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎరవేన అజయ్ తదితరులు పాల్గొన్నారు.



# సంక్షోభంలో వస్త్రపరిశ్రమ

- పెండింగ్‌లో రూ.485.89 కోట్ల బకాయిలు
- సిరిసిల్లలో నెలలుగా ఉపాధి కరువు
- రోడ్డునపడ్డ నేతన్నల కుటుంబాలు
- తిలా పాపం..తలా పిడికెడుగా బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్‌లు



హైదరాబాద్: సిరిసిల్లలోని 15 వేల మంది పవర్‌లూమ్ కార్మికుల కుటుంబాల పరిస్థితి దారుణంగా ఉన్నది. ఒకరు తట్టాపనికి పోతుంటే మరొకరు సుతారి(భవన నిర్మాణ రంగంలో) పనికి పోతున్నారు. కొందరు హోటళ్లలో పనికి కుదురుతున్నారు. ఉపాధిలేక వలసబాట పడుతున్నారు. అనారోగ్య సమస్యలు, ఇతర పనులు చేయలేని వారి పరిస్థితి మరింత అగమ్యగోచరంగా తయారైంది. ఓవైపు ఉపాధిపోయి పెండ్లీడుకొచ్చిన ఇద్దరు ఆడబిడ్డలను పోషించలేక..మరోవైపు అనారోగ్య సమస్య తీవ్రమవ్వడంతో తడక శ్రీనివాస్ ఆత్మహత్య చేసుకోవడం సమస్య తీవ్రతను ఎత్తిచూపుతున్నది. ఈ పరిస్థితికి కారణం ఎవరు అని మూలాల్లోకి వెళ్లి పరిశీలిస్తే తిలా పాపం.. తలా పిడికెడు అన్నట్టు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం..గతంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం..ప్రస్తుత కాంగ్రెస్ సర్కారు పాత్ర స్పష్టమవుతున్నది. కాగా, ఇప్పుడు రాష్ట్రంలో బీజేపీ–కాంగ్రెస్ ఒక్కటే అని బీఆర్ఎస్ ఆరోపిస్తుంటే బీఆర్ఎస్–బీజేపీ ఒక్కటని కాంగ్రెస్ విమర్శలు ఎక్కుపెడుతుంటే బీఆర్ఎస్–కాంగ్రెస్ ఒక్కటని బీజేపీ గొంతుచించుకుంటున్నది. రాజకీయ విమర్శలు ఎన్ని చేసుకున్నా..కార్మికులకు అన్యాయం చేయడంలో మాత్రం అన్ని పార్టీల విధానాలూ ఒక్కటేనని సిరిసిల్ల నేత కార్మికుల కష్టాలు స్పష్టం చేస్తున్నాయి. బీజేపీకి ఓట్లు తప్ప నేతన్న వ్యథలు పట్టవా?

కరీంనగర్ పార్లమెంటరీ స్థానంలో సిరిసిల్ల ఉంది. ప్రస్తుతం అక్కడ ఎంపీగా బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజరు ఉన్నారు. ఆ నియోజకవర్గంలో వస్త్రపరిశ్రమపై ప్రత్యక్షంగా, పరోక్షంగా ఆధారపడి జీవించే వారు లక్షమందికిపైనే ఉంటారనేది నిజం. కరీంనగర్ పార్లమెంట్ స్థానంలో గెలుపోటముల్లోనూ వారి పాత్ర కీలకం. అలాంటి వారి సంక్షేమం కోసం ఎవ్వరూ ముందుకు రావడం లేదు. సమస్యను మాత్రం రాజకీయంగా వాడుకోవాలని చూస్తున్న పరిస్థితి కొట్టొచ్చినట్టు కనిపిస్తున్నది. బండి సంజరు పార్లమెంట్‌లో తన ఎంపీ పరిధిలోని నియోజవర్గ పరిధిలోని సిరిసిల్ల పవర్‌లూమ్ కార్మికుల పక్షాన గొంతెత్తింది ఏనాడూ లేదు. పైగా, కేంద్రంలోని మోడీ సర్కారు వస్త్రపరిశ్రమను దెబ్బతీసి కార్పొరేట్లకు ధారాదత్తం చేస్తూ పోతున్నా తనకేం పట్టనట్టు వ్యవహరించారనే విమర్శ ఉంది. నేత కార్మికుడు చనిపోతే మహాత్మాగాంధీ బునకర్ బీమా యోజన పథకం కింద లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని గతంలో కేంద్ర ప్రభుత్వం ఇచ్చేది. నేతన్నలకు ఐసీఐసీఐ లాంబాడ్ హెల్త్ స్కీమ్ ఉండేది. హౌస్ కమ్ వర్క్‌షెడ్ పథకం కింద చేనేత కార్మికునికి లక్షా 50 వేల రూపాయల ఆర్థిక సహాయం అందేది. కేంద్రంలోని మోడీ సర్కారు వీటన్నింటి రద్దు చేస్తు పోతున్నా నేతన్నల పక్షాన బండి ఏనాడూ నిలబడి కొట్లాడలేదు. గతంలో ఉన్న 22 రకాల రిజర్వేషన్లను 11 రకాలకు కుదించినా తనకేం పట్టనట్టు ఆయన వ్యవహరించారు. చేనేత రంగానికి ఏటేటా నిధులను తగ్గిస్తూ పోతున్నా..తన నియోజకవర్గంలో పవర్‌లూమ్ కార్మికుల పక్షాన పార్లమెంట్‌లో సంజరు ఏనాడూ మాట్లాడలేదు. పదేండ్ల కాలంలో వస్త్రపరిశ్రమ ముడిసరుకుల ధరలు రెట్టింపు అయ్యాయి. దీనికితోడు పట్టుపై 12 శాతం, నూలుపై ఐదు శాతం, రంగులు, రసాయనాలపై ఐదు నుంచి 12 శాతం, తయారైన వస్త్రం అమ్మే సమయంలో ఐదు శాతం ఇలా జీఎస్టీ మీద జీఎస్టీ వేస్తూ పోతున్నా ఏనాడూ అయ్యో సిరిసిల్ల నేతన్నలకు దెబ్బ మీద దెబ్బ తగిలి అన్యాయం జరుగుతుందనే సోయే ఆయనకు లేకుండా పోయింది. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఈ భారాలతో నేతన్నలు మనుగడ సాగించలేని పరిస్థితి. జాతీయ చేనేత బోర్డును రద్దు చేసి చేనేత కార్మికుల గొంతును నొక్కేస్తున్నా బండిసంజరు తనకేం పట్టనట్టు వ్యవహరించడంపై కార్మికులు కోపంతో ఉన్నారు.

# రాజ్యాంగాన్ని రక్షించుకోవటమే కమ్యూనిస్టుల కర్తవ్యం

**- సమస్యలపై పోరాటాల ద్వారానే ప్రజా మద్దతును పొందగలుగుతాం : సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం**

ఖమ్మం: మతోన్మాద శక్తుల నుంచి రాజ్యాంగాన్ని రక్షించుకోవటమే నేడు కమ్యూనిస్టుల ప్రధాన కర్తవ్యంగా ఉండాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. బుధవారం ఖమ్మం జిల్లా కేంద్రంలోని సుందరయ్య భవన్‌లో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కొమ్ము శ్రీను అధ్యక్షతన జరిగిన పాలేరు నియోజకవర్గం జనరల్ బాడీ సమావేశంలో తమ్మినేని మాట్లాడారు. దేశంలో మతోన్మాదశక్తులు రాజ్యాంగాన్ని మార్చేందుకు, అసలు రాజ్యాంగమే లేకుండా మనువాదాన్ని అమలు చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నాయని, దాన్ని తిప్పికొట్టడం కమ్యూనిస్టుల ప్రధాన కర్తవ్యంగా ఉండాలన్నారు. ఒకవైపు మతోన్మాద శక్తులను ఎదుర్కొంటూనే మరోవైపు ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటాలు చేయాలని, పోరాటాలతోనే ప్రజా మద్దతును పొందగలుగుతామని స్పష్టంచేశారు. ప్రస్తుతం జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా కార్యకర్తలు అహర్నిశలు పనిచేయాలని పిలుపునిచ్చారు. దేశాన్ని దోచుకుంటున్న బీజేపీ.. ఇచ్చిన హామీలు అమలు చేయకుండా పక్కదారి పట్టించేందుకు అనేక రకాలుగా మతం పేరుతో రాజకీయాలు చేస్తున్నదని, ఆ రాజకీయాల్లో పడి దేశ




ప్రజలు మోసపోవద్దన్నారు. ఇచ్చిన వాగ్దానాలు అమలు చేశాకే ఓటు అడగాలని ప్రజా ప్రతినిధులను ప్రశ్నించాలని తెలిపారు. వేసవి తీవ్రతతో నీళ్ళు లేక పంటలు ఎండిపోతున్నందున ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 6 గ్యారంటీల అమలులో అవకతవకలు జరగకుండా రాష్ట్ర ప్రభుత్వం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బుగ్గవీటి సరళ, జిల్లా కమిటీ సభ్యులు షేక్ బషీరుద్దీన్, నండ్ర ప్రసాద్, ఊరడి సుదర్శన్ రెడ్డి, గొడవర్తి నాగేశ్వరరావు, మండల కార్యదర్శి ఎడవల్లి రమణారెడ్డి, మండల నాయకులు అంగిరేకుల నరసయ్య, వశపొంగు వీరన్న, తుళ్లూరు నాగేశ్వరరావు, దాసరి మహేందర్, బింగి రమేష్, మల్లెల సన్మతరావు, తదితరులు పాల్గొన్నారు.

# 'ఉద్యోగ సంఘాల్లో చీలిక తెచ్చే పయత్నం'

హైదరాబాద్ : ఉద్యోగ సంఘాల్లో చీలిక తెచ్చే పయత్నం చేస్తున్నారని కాంగ్రెస్ సర్కారుపై బీఆర్ఎస్ నేత ,ఉద్యోగ సంఘాల జే ఏసీ మాజీ చైర్మన్ దేవి ప్రసాద్ అన్నారు.

తెలంగాణ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 100 రోజులు కావస్తున్నా ... ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదన్నారు. అనేక హామీలు ఇచ్చి అర చేతిలో వైకుంఠం చూపించారని మండిపడ్డారు. మొన్న జరిగిన కేబినెట్ భేటీలో ఉద్యోగాలకు సంబంధించి చర్చించలేదన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఉద్యోగస్తులకు ఒక DA ఇచ్చేందుకు కేబినెట్‌లో నిర్ణయించిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత పట్టించుకున్న పాపాన పోలేదన్నారు.

ఒకటో తారీఖు జీతాలు ఇస్తున్నామని గొప్పలు చెప్తున్నారని.. కానీ చాలా మందికి ఫస్ట్ నాడు జీతాలు రావడం లేదన్నారు.కొంత మంది ఉద్యోగస్తులకు మాత్రమే ఒకటో తారీఖు నాడు జీతాలు ఇస్తున్నారన్నారు. రైతులకు కావాల్సిన సౌకర్యాలు కల్పించిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదే అన్నారు. ఇవాళ రైతుల పరిస్థితి చూస్తుంటే కన్నీళ్లు వస్తున్నాయన్నారు. నాగార్జున సాగర్ ఎడమ కాల్వ కింద పంటలు ఎండిపోతున్నాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలనపై దృష్టి పెట్టడం లేదని.. సీఎం, మంత్రులు కేసీఆర్‌పై దుమ్మెత్తి పోయడమే పనిగా పెట్టుకున్నారన్నారు. బీఆర్ఎస్‌పై కోపం ఉంటే రైతులపై తీర్చుకోకండని రిక్వెస్ట్ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ ద్వారా వేళఎకరాలకు సాగునీరు ఇచ్చామన్నారు. మంత్రులు కేసీఆర్‌ను తిట్టడంలో పోటీ పడుతున్నారన్నారు. తిట్టడం మానేసి




తెలంగాణను అబివృద్ధి వైపు తీసుకెళ్లేందుకు పోటీ పడాలని సూచించారు. ఉద్యోగాల సంఘాలకు గౌరవం ఇచ్చిన పార్టీ బీఆర్ఎస్ అన్నారు. తాగునీటి విషయం లో బెంగుళూరులాగా హైదరాబాద్ కాకూడదని హై కోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని చాలా సీరియస్‌గా హెచ్చరించిందని తెలిపారు. నీటి సమస్య రాకుండా చూడాలని కోరారు. ఉద్యోగ సంఘాల్లో చీలిక తెచ్చే ప్రయత్నం చేస్తున్నారని.. ఉద్యోగ సంఘాల్లో మితిమీరిన జోక్యం చేసుకుంటున్నారని ఫైర్ అయ్యారు. తక్షణమే ఉద్యోగులు ఇతర వర్గాల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పార్లమెంటు ఎన్నికల్లో ఎవరిని గెలిపించాలో నిర్ణయించేది ప్రజలని.. కాంగ్రెస్ నేతలు కాదన్నారు. పార్లమెంటు ఎన్నికల కోడ్ రాకముందే సీఎం రేవంత్ ఉద్యోగుల డీఏ ఇతర సమస్యలపై స్పందించాలన్నారు.

# నిజామాబాద్‌లో ఎస్‌బీఐ ఏటీఎం చోరీ..

## 25 లక్షలు ఎత్తుకెళ్లిన దుండగులు

నిజామాబాద్: నిజామాబాద్ జిల్లా రుద్రూర్‌లో భారీ చోరీ జరిగింది. బస్టాండ్ సమీపంలోని ఎస్‌బీఐ ఏటీఎంను ధ్వంసం చేసిన గుర్తుతెలియని వ్యక్తులు.. రూ.25 లక్షలు దోచుకెళ్లారు. బుధవారం అర్ధరాత్రి దాటిన తర్వాత బొలెరో వాహనంలో వచ్చిన నలుగురు దుండగులు.. ముసుగులు ధరించి ఉన్న వారు తమ ఫుటేజ్ రికార్డు కాకుండా ఇరువైపులా ఉన్న సీసీ కెమెరాలపై స్ప్రే చేశారు. అనంతరం ఏటీఎంను ధ్వంసం చేసి రూ.25 లక్షల నగదును ఎత్తుకెళ్లారు. మెషిన్ విడిభాగాలను బయట పడేశారు. సమాచారం అందుకున్న రుద్రూర్ పోలీసులు అక్కడికి చేరుకున్నారు. ఘటనా స్థలాన్ని పరిశీలించిన క్లూస్ టీమ్ ఆధారాలను సేకరించారు. ఈ చోరీపై కేసు నమోదుచేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



# ఇది ట్రైలర్ మాత్రమే ఇంకా చాలాదూరం వెళ్లాలి

## రైల్వే ప్రాజెక్టుల శంకుస్థాపనలో ప్రధాని మోడీ

హైదరాబాద్: 'ఈ పదేండ్ల పాలన ట్రైలర్ మాత్రమే. నేను ఇంకా చాలా దూరం వెళ్లాలి' అని ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. మంగళవారంనాడాయన రూ.1 లక్షా 6వేల కోట్ల విలువైన రైల్వే ప్రాజెక్టులకు శంఖుస్థాపన, జాతికి అంకితం చేసే పనులను అహ్మదాబాద్ నుంచి వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ సందర్భంగా సికింద్రాబాద్ –విశాఖపట్నం వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌కు జెండా ఊపారు. కేంద్ర రైల్వే కమ్యూనికేషన్స్, ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ శాఖల మంత్రి అశ్వినీవైష్ణవ్ కూడా పాల్గొన్నారు. రాష్ట్రం నుంచి ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి కూడా వర్చువల్‌గా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో నిర్వహించిన వర్చువల్ కార్యక్రమంలో కేంద్ర మంత్రి జీ కిషన్‌రెడ్డి, దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్, సికింద్రాబాద్ డివిజన్ డివిజనల్ రైల్వే మేనేజర్ భరతేష్ కుమార్ జైన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ శ్రీలంక, మొజాంబిక్, సెనెగల్, మయన్మార్, సూడాన్ వంటి దేశాలకు మేడ్ ఇన్ ఇండియా లోకోమోటివ్‌లు, కోచ్‌లు ఎగుమతి అవుతున్నాయని తెలిపారు. మేడ్ ఇన్ ఇండియా సెమీ



హైస్పీడ్ రైళ్లకు డిమాండ్ పెరగడం వల్ల ఇలాంటి కర్మాగారాలు ఆవిర్భవిస్తూ, రైల్వేల పునరుద్ధరణ, కొత్త పెట్టుబడులు, కొత్త ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నాయని అన్నారు. పదేండ్ల క్రితం కంటే రైల్వేల అభివృద్ధి మరింత వేగవంతం అయ్యిందనీ, ప్రతిపక్షాలు దీన్ని సహించలేకపోతున్నాయని అన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 2014 నుంచి సాధారణ బడ్జెట్‌లో రైల్వే బడ్జెట్‌లో కలిపేయడం వల్ల రైల్వేల అభివృద్ధికి ఎక్కువ వనరులు అందించడం సాధ్యమైందని తెలిపారు. రైల్వే కారిడార్లను మరింత విస్తరించాల్సిన అవసరం ఉందనీ, ఆ దిశగా తమ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని చెప్పారు.

# కేంద్రంలో గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్ల కోసం పోరాటం

## తెలంగాణ గిరిజన సంఘం

హైదరాబాద్ : కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం గిరిజన హక్కులను కాలరాస్తోందని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు మూడ్ ధర్మానాయక్ విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న గిరిజన వ్యతిరేక విధానాలను వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. కేంద్రంలో గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్‌లు కల్పించాలని డిమాండ్ చేశారు. కామ్రేడ్ ఠాను నాయక్ స్ఫూర్తితో 20న జరిగే గిరిజన రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలన్నారు. తెలంగాణ గిరిజన సంఘం హైదరాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఫలుక్ నామ, రవీందర్ నాయక్ నగర్ లో 20న జరిగే రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని గోడ పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎం. ధర్మనాయక్. మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం గిరిజన వ్యతిరేక విధాలను అవలంబిస్తున్నదని దానికి వ్యతిరేకంగా కామ్రేడ్ ఠాను నాయక్ స్ఫూర్తితో పోరాటానికి రావాలని గిరిజనులకు పిలుపునిచ్చారు 'మార్చి 20వ తేదీన' ఠాను నాయక్ వర్ధంతి సభ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరుపుకుంటున్నామని తెలిపారు.

చేసిన పోరాట స్ఫూర్తితో తమ హక్కుల సాధన కోసం మరో పోరాటం చేయాలని గిరిజనులకు పిలుపునిచ్చారు. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం గిరిజనుల హక్కులను కాలరాస్తూ ప్రభుత్వ సంస్థలను ప్రైవేటుపరం



చేస్తున్నదని, కారు చౌకగా అమ్మేస్తున్నదని ఆరోపించారు. మరోసారి బిజెపి ప్రభుత్వం కేంద్రంలో వస్తే గిరిజనులకు అన్యాయం జరుగుతుందని వారన్నారు. దేశంలో గిరిజనుల నిష్పత్తి ప్రకారం రిజర్వేషన్ పెంచాలని డిమాండ్ చేశా4రు. అనేక గిరిజన తెగలు ఇప్పటికీ షెడ్యూల్ తెగలుగా గుర్తించబడలేదని వాటికోసం గిరిజనులు అనేక ఆందోళన చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజన భాష అనేక తెగల్లో తమ భాషను మాట్లాడుకుంటున్నారని భాష కనుమరుగయ్యే పరిస్థితి ఉన్నదని అందుకోసం గిరిజనులు మాట్లాడే భాషకు లిపి కనుగొని ఎనిమిదవ షెడ్యూల్లో చేర్చి విద్యా బోధించి భాషను రక్షించాలని కోరారు.

# గోదావరి జలాలు విడుదల చేసి పంటలు కాపాడాలి

చేర్యాల, మార్చి 13 : తపాస్‌పల్లి, లద్నూరు రిజర్వాయర్లకు ప్రభుత్వం వెంటనే గోదావరి జలాలు పంపింగ్ చేసి చేర్యాల, కొమురవెల్లి, మద్దూరు, ధూళిమిట్ట మండలంలోని చెరువులు, కుంటలు నింపి రైతుల పంటలు కాపాడాలని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి డిమాండ్ చేశారు.

సిద్దిపేట జిల్లా చేర్యాల పట్టణంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే పల్లా కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి, ఆయన కుమారులు చేపడుతున్న పనులపై ఫైర్ అయ్యారు. రైతులను ఆదుకునే మనసు కాంగ్రెస్ సర్కారుకు లేదన్నారు. గోదావరి జలాలలు అందుబాటులో ఉన్నప్పటికి ఎందుకు తపాస్‌పల్లి, లద్నూరు రిజర్వాయర్ నింపడం లేదని ప్రశ్నించారు. సంబంధిత అధికారులు వెంటనే రిజర్వాయర్లు నింపి చెరువులు, కుంటలకు నీల్లు విడుదల చేయాలన్నారు. అసెంబ్లీ ఎన్నికల ముందు మంత్రి కేటీఆర్ ద్వారా జీవో నెం.824 ద్వారా చేర్యాల మున్సిపాలిటీకి రూ.10కోట్లు, జనగామ మున్సిపాలిటీకి రూ.25కోట్లు తాను మంజూరు చేయించానని చెప్పారు.



అవే నిధులతో ఓటమి పాలైన నాయకులు కొబ్బరికాయలు కొట్టి ప్రారంభోత్సవాలు చేస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నేతలు, నాయకులు గ్రామాల్లో, పట్టణాల్లో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో పాటు ఇతరులను బెదిరిస్తే బయపడేది లేదని అన్నివర్గాలను బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందన్నారు.

# కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయం.. ఢిల్లీలో మరో రెండు మెట్రో కారిడార్లు

న్యూఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీలో రెండు కొత్త మెట్రో లైన్లను కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. మెట్రో రైల్ ఫేజ్–4లో భాగంగా ఇందర్‌లోక్ నుంచి ఇంద్రప్రస్థ వరకు, లజపతి నగర్ నుంచి సాకేత్ జీ–బ్లాక్ వరకు నిర్మాణం చేపట్టనుంది.

రూ. 8,339 కోట్లతో ఈ రెండు కొత్త కారిడార్ల నిర్మాణం జరగనుంది. ప్రధానమంత్రి నరేంద్రమోదీ అధ్యక్షతన బుధవారం సమవేశమైన కేంద్ర కేబినెట్‌లో ఈ నిర్ణయం తీసుకున్నారు.

లజ్‌పత్ నగర్ నుంచి సాకేత్ జీ బ్లాక్ వరకు 8.4 కి.మీ మెట్రో లైన్ ఎనిమిది స్టేషన్‌లను కలిగి ఉంటుందని కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్ తెలిపారు. ఇక ఇందర్‌లోక్ నుంచి ఇంద్రప్రస్థ వరకు 12.4 కి.మీ పొడవు ఉంటుందని పేర్కొన్నారు. వీటి మధ్య పది స్టేషన్లు ఉండనున్నట్లు తెలిపారు. మార్చి 29 నాటికి వీటి నిర్మాణం పూర్తవ్వనున్నట్లు చెప్పారు. దీనితో రాజధాని మెట్రో నెట్‌వర్క్ ఢిల్లీ ఎన్సీఆర్ పరిధిలో 450 కి.మీకి విస్తరించనుంది.



ప్రధాని మోదీ అధ్యతన సమవేశమైన కేంద్ర కేబినెట్ భేటీ ముగిసింది. మార్చి 15న సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం ఉందని వార్తలు వస్తున్న నేపథ్యంలో ఈ టర్మ్‌కు ఇదే చివరి కేబినెట్ కావడంతో ఈ భేటీకి ప్రాధాన్యత ఏర్పడింది.

# బలపరీక్షలో నెగ్గిన హర్యానా కొత్త సీఎం

చండీగఢ్: హర్యానా కొత్త సీఎం నాయాబ్ సింగ్ సైనీ రాష్ట్ర అసెంబ్లీలో జరిగిన బల పరీక్షలో విజయం సాధించారు. మూజువాణీ ఓటు ద్వారా విశ్వాస పరీక్షలో నెగ్గారు. బీజేపీ ప్రభుత్వానికి అయిదుగురు జేజేపీ ఎమ్మెల్యేలు, ఆరుగురు స్వతంత్ర్య ఎమ్మెల్యేలు మద్దతిచ్చారు. ఇక 90 మంది సభ్యులున్న అసెంబ్లీలో 41 మంది బీజేపీ సభ్యులున్నారు. జేజేపీకి 10 మంది, కాంగ్రెస్‌కు 30 మంది, ఇండియన్ నేషనల్ లోక్‌దళ్‌కు ఒక ఎమ్మెల్యే, హరియాణా లోఖిత్ పార్టీ ఎమ్మెల్యే, ఏడుగురు స్వతంత్ర్య ఎమ్మెల్యేలు ఉన్నారు. కాగా మనోహర్ లాల్ ఖట్టర్ ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయడంతో అనూహ్యంగా.. సైనీ సీఎంగా బాధ్యతలు చేపట్టిన విషయం తెలిసిందే. తమ ప్రభుత్వానికి 48 మంది ఎమ్మెల్యేల మద్దతుందని, బలనిరూపణకు బుధవారం అసెంబ్లీ ప్రత్యేక సెషన్ నిర్వహణకు అనుమతి ఇవ్వాలంటూ నూతన సీఎం సైనా గవర్నర్ బండారు దత్తాత్రేయకు లేఖ రాశారు. హరియాణాలో గడిచిన 48 గంటల్లో రాజకీయ ముఖచిత్రం ఒక్కసారిగా మారిపోయింది. మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి పదవికి బీజేపీ సీనియర్ నేత మనోహర్‌లాల్ ఖట్టర్, మంత్రి వర్గం మొత్తం రాజీనామా చేయడం మొదలు ఓబీసీ నేత నాయబ్ సైనీ నూతన ముఖ్యమంత్రిగా



ప్రమాణస్వీకారం చేయడందాకా మంగళవారం అనూహ్య పరిణామాలు చోటుచేసుకున్నాయి. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో సీట్ల సర్దుబాటు విషయంలో బీజేపీ సంకీర్ణ ప్రభుత్వంలో దుష్యంత్ చౌతాలా సారథ్యంలోని జననాయక్ జనతా పార్టీ(జేజేపీ)తో విభేదాలు ముదరడంతో ఖట్టర్ సీఎం పదవిని వదులుకోవాల్సి వచ్చింది. అయితే ఖట్టర్‌ను లోక్‌సభ ఎన్నికల్లో బరిలో నిలిపేందుకే బీజేపీ ఆయనను సీఎం పీఠం నుంచి దింపేసిందని మరో వాదన వినిపిస్తోంది.

# పాడైంది పన్ను కాదు.. వెన్నెముక

హైదరాబాద్: ఒక్క పన్ను పాడైతే అన్ని పీకేసుకుంటామా, ఎన్నికల్లో ప్రజలు అత్యాశకు పోయారని, ముఖ్యమంత్రి భాషపైన నిన్నటి కరీంనగర్ సభలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన వ్యాఖ్యలను రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు.

కేసీఆర్ చెప్పినట్లుగా పాడైంది పన్ను అయితే బాగుండేది కానీ కేసీఆర్ అవినీతికి బలైంది కాళేశ్వరానికి వెన్నెముకలాంటి మేడిగడ్డ, మనిషికి వెన్నెముక ఎంత ముఖ్యమో కాళేశ్వరం ప్రాజెక్టుకు మేడిగడ్డ కూడా అంతే ముఖ్యం. మనిషి శరీరంలో కాళ్లు, చేతులు, ముక్కు, మొఖం ఇలా అన్ని బాగానే ఉన్నా వెన్నెముక విరిగిపోతే ఎలా ఉంటుందో ఇప్పుడు కాళేశ్వరం పరిస్థితి కూడా అలాగే ఉందన్నారు. మేడిగడ్డ తర్వాత అన్నారం సుందిళ్ల పరిస్థితి కూడా ఆందోళనకరంగా ఉందన్నారు. కేసీఆర్ అవినీతి జబ్బు ఒక మేడిగడ్డకే పరిమితం కాలేదని, ఆ జబ్బు అన్నారం సుందిళ్ళకు కూడా పాకిందని అన్నారు. తానే ఇంజనీర్, తానే డిజైనర్, తానే తాపీ మేస్త్రి అనే విధంగా వ్యవహరించారని కాళేశ్వరం కేసీఆర్ అవినీతి అహంకారానికి మూర?త్వానికి నిదర్శనం అని విమర్శించారు.

ఎత్తిపోతల. తిప్పిపోతల కాళేశ్వరం ప్రాజెక్ట్ వెన్నెముక అయిన మేడిగడ్డ బ్యారేజీ మొత్తం 22 పిల్లర్లలో దాదాపు 7 పిల్లర్లు 3 ఫీట్ల మేరకు కుంగినవని సాక్షాత్తు ఎన్డీఎస్ఏ, కేంద్ర ప్రభుత్వ జల వనరుల నిపుణులు, మన ప్రభుత్వ నిపుణులు, రిటైర్డ్ ఇంజనీరింగ్ అధికారులు మేధావులు. రైతు సంఘాల నేతలు, ప్రజా ప్రతినిధులు, వివిధ పత్రికల ఎడిటర్లు, జర్నలిస్టులు ఇలా ప్రజలు అందరూ ఏకరువు పెడుతుంటే.. అపర మేధావి కేసీఆర్ సమస్యను చిన్నదిగా చూపించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. శాసనసభలో సాగునీటి ప్రాజెక్టులపై జరిగిన చర్చలు పాల్గొనకుండా పారిపోయిన పెద్దమనిషి 80వేల పుస్తకాలు చదివిన మేధావి కాళేశ్వరం రూపశిల్పి ఇప్పుడు టీవీల ముందుకు వచ్చి మాట్లాడుతారంట అని ఎద్దేవా చేశారు.

భూమి ఆకాశం ఉన్నన్నిరోజులు బీఆర్ఎస్ ఉంటుందని కేసీఆర్ వ్యాఖ్యలపై స్పందిస్తూ .. టీఆర్ఎస్ స్థానంలో కేసీఆర్ ఏర్పాటు చేసిన భారత రాష్ట్ర సమితి పరిస్థితి ఏమైందో అందరికీ తెలుసని, దేశంలో



గత్తెర లేప్తా, భూకంపం సృష్టిస్తా అని చెప్పిన వ్యక్తి దేశంలో ఏ ఒక్క రాష్ట్రంలో పోటీ చేయలేక చేతులెత్తేయగా, ఉన్న రాష్ట్రంలో ప్రజలు కేసీఆర్ కుర్చీ మడత పెట్టారని, రాబోయే రోజుల్లో ఎన్నికల్లో పోటీ చేయడానికి కూడా బీఆర్ఎస్‌కు అభ్యర్థులు దొరకలేని పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. కేసీఆర్ పాలనలో జరిగిన పాలనపరమైన తప్పిదాలను కాంగ్రెస్ ప్రభుత్వంపై రుద్దే ప్రయత్నం చేస్తున్నారని దుయ్యబట్టారు. కరువుకు కాంగ్రెస్ పార్టీకి ఏమైనా సంబంధం ఉందా ? మా ప్రభుత్వం డిసెంబర్ 7వ తేదీన ఏర్పడిందని, అప్పటికే వర్షాకాలం సీజన్ ముగిసిందనే విషయాన్ని కేసీఆర్ గుర్తుంచుకోవాలన్నారు.

ప్రజలు అత్యాశకు పోయారని ప్రజాతీర్పును కేసీఆర్ చులకన చేస్తున్నారని, తనకు ఓటు వేసినంత కాలం ప్రజలు మంచివారు, వ్యతిరేకంగా ఓటు వేస్తే మాత్రం ప్రజలకు తెలివి లేదు మూరు?లు అన్నట్లుగా కేసీఆర్ మాట్లాడుతున్నారని విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజా తీర్పును ఆమోదిస్తున్నాము అని ఈరోజు వరకు కేసీఆర్ నోటినుండి వెలువడిందా ? ప్రజా తీర్పును ప్రశ్నించేలా కేసీఆర్ మాట్లాడడం ఎంత వరకు సమంజసం ? కాంగ్రెస్ పార్టీ మానిఫెస్టోను కాపీ చేసి 400కు సిలిండర్ ఇస్తానంటే కూడా కేసీఆర్ హామీలను ప్రజలు నమ్మలేదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భాష గురించి కేసీఆర్ మాట్లాడడం దెయ్యాలు వేదాలను వల్లించినట్లే ఉందన్నారు. పీకడానికి , తోక మట్ట బొందలగడ్డ సన్యాసి రండ వంటి పదాలను అలవోకంగా వదిలేసింది కేసీఆర్ కాదా ? తెలంగాణ రాజకీయాల్లో నీచమైన భాష తిట్ల ప్రయోగాలకు కేసీఆర్ ఆద్యుడు అని విమర్శించారు.

# ఐదేళ్లలో 22వేల ఎన్నికల బాండ్లు జారీ

న్యూఢిల్లీ: ఎన్నికల బాండ్ల వ్యవహారంలో సుప్రీంకోర్టు కన్నెర్ర చేయడంతో దిగివచ్చిన ఎస్బీఐ.. మొత్తానికి బాండ్ల వివరాలను తెలియజేస్తూ అఫిడవిట్ దాఖలు చేసింది. ఈ మేరకు ఒక పెన్ డ్రైవ్ లో బాండ్ల వివరాలను సర్వోన్నత న్యాయస్థానానికి అందజేసింది.

2019 ఏప్రిల్ నుంచి ఈ ఏడాది ఫిబ్రవరి 15వరకూ మొత్తం 22,217 బాండ్లు జారీ చేసినట్లు ఎస్బీఐ పేర్కొంది. వీటిలో 22,030 బాండ్లను వివిధ రాజకీయ పార్టీలు తీసుకున్నాయి. మిగతా 187 బాండ్ల నగదు ప్రధాని రిలీఫ్ ఫండ్ కు జమ అయింది. ఎన్నికల బాండ్ల పథకం రాజ్యాంగ విరుద్ధమని ఫిబ్రవరి 15న సుప్రీంకోర్టు తీర్పు వెలువరిస్తూ, ఇప్పటివరకూ జారీ చేసిన బాండ్లు, వాటివల్ల లబ్ధి పొందిన రాజకీయ పార్టీల వివరాలను ఈనెల 12వ తేదీలోగా అందజేయాలని ఆదేశించింది. అయితే ఈ వివరాల అందజేతకు ఎస్బీఐ గడువు




కోరడంతో సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. దీంతో ఎస్బీఐ దిగివచ్చి, సంబంధిత వివరాలను కోర్టుకు అందజేసింది.

# అరుణాచల్ ప్రదేశ్ మాదే.. చైనాకు భారత్ గట్టి చురక

## మీ పిచ్చి వాదనలు వాస్తవాలను మార్చలేవు
## చైనాకు భారత్ గట్టి చురక

న్యూఢిల్లీ: ప్రధాని నరేంద్ర మోడీ ఇటీవల అరుణాచల్‌ప్రదేశ్‌లో పర్యటించడంపై చైనా తన అక్కసు వెళ్లగక్కడం తెలిసిందే.' జాంగ్‌నన్' ప్రాంతం తమ భూభాగమని, అక్కడ భారత్ వేస్తోన్న అడుగులు సరిహద్దు వివాదాన్ని మరింత సంక్లిష్టం చేస్తాయని చైనా విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి వాంగ్ వెన్‌బిన్ నోరు పారేసుకున్నారు. ఈ విషయమై న్యూఢిల్లీతో దౌత్యపరంగా నిరసన తెలియజేసినట్లు ఆయన తెలిపారు.

దీంతో ఈ వ్యాఖ్యలపై భారత విదేశాంగ శాఖ దీటుగా సమాధాన మిచ్చింది.' ప్రధాని మోడీ అరుణాచల్ ప్రదేశ్ పర్యటనను ఉద్దేశిస్తూ చైనా చేసిన వ్యాఖ్యలను మేము తీవ్రంగా ఖండిస్తున్నాం. భారత్‌లోని ఇతర రాష్ట్రాల్లో మాదిరిగానే అరుణాచల్‌లోనూ మా నేతలు పర్యటనలను చేపడతారు. ఈ పర్యటనలను వ్యతిరేకించడం, భారత అభివృద్ధి ప్రాజెక్టులపై అభ్యంతరాలు వ్యక్తం చేయడం సహేతుకం కాదు. ఇది వాస్తవాలను ఏమాత్రం మార్చదు. అరుణాచల్‌ప్రదేశ్ ఎప్పటికీ భారత్‌లో అంతర్భాగమే. ఈ విషయాన్ని చైనాకు ఇప్పటికే అనేక సార్లు స్పష్టంగా చెప్పాం' అని విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ మంగళవారం అధికారిక ప్రకటనలో తెలిపారు.

అరుణాచల్‌ప్రదేశ్‌లో ప్రధాని మోడీ ఇటీవల పర్యటించిన విషయం తెలిసిందే. చైనా భారత్ సరిహద్దుల్లోలని తవాంగ్‌కు సైనిక బలగాలను, సాయుధ సంపత్తిని తరలించేందుకు ఉపయోగపడే ' సేలా 'సొరంగమార్గాన్ని ఆయన ప్రారంభించారు.అయితే ఈ రాష్ట్రాన్ని చైనా 'జాంగ్‌నన్'( దక్షిణ టిబెట్)గా పేర్కొంటోంది. ఈ క్రమంలోనే మోడీ పర్యటనపై అక్కసు వెళ్లగక్కింది. అది తమ భూభాగమేనంటూ మళ్లీ పాత పాటే పాడింది.




# బీజేపీ ప్రజలు దృష్టి మళ్లిస్తోంది: రాహుల్ గాంధీ

నిరుద్యోగం వంటి అంశాలు దేశం ఎదుర్కొంటున్న కీలక సమస్యలని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ చెప్పారు. ఈ సమస్యల్ని పరిష్కరించకుండా వీటి నుండి ప్రజల దృష్టి మళ్లించడానికి బీజేపీ ట్రై చేస్తోంది అని అన్నారు.

భారత్ జోడో న్యాయ యాత్ర సందర్భం గా మహారాష్ట్రలో ధూలే జిల్లా లోని దొండైచ గ్రామం లో బుధవారం జరిగిన సభలో ప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన వెంటనే కులగణన చేపడతామని హామీ ఇచ్చారు. దేశంలో దళితులు గిరిజనులు మైనారిటీలకు ప్రాతినిధ్యం లేదని అన్నారు సంపన్నులకి 16 లక్షల కోట్లని మాఫీ చేసిన బిజెపి ప్రభుత్వం రైతులకు ఎందుకు మాఫీ చేయట్లేదు అన్నారు దేశంలో 70 కోట్ల మంది ప్రజల వద్ద ఉన్న సంపద 22 మంది వద్ద ఉన్నదానికి సమానమని చెప్పారు



అన్యాయం జరిగిందన్నారు కాంగ్రెస్ అధికారంలోకి రాగానే సమస్యలను పరిష్కరిస్తుందని రాహుల్ గాంధీ అన్నారు.

# సాగునీటి ప్రాజెక్టులతో కోస్తాకు అన్యాయం!



సాగునీటి ప్రాజెక్టుల విషయంలో వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వ వైఖరిని వెల్లడించేందుకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్లు ఇస్తున్న చంద్రబాబు కోస్తాంధ్ర ప్రాజెక్టుల గురించి వివరించారు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతికి రూ. 780 కోట్లు కేటాయించి.. రూ.ఐదు కోట్లు మాత్రమే ఖర్చు పెడతారా అని చంద్రబాబు మండిపడ్డారు. తన సొంత కేసుల్లో గెలుస్తున్న ముఖ్యమంత్రి ప్రాజెక్టుల కేసుల్లో మాత్రం ఓడిపోతున్నారని ఎద్దేవా చేశారు. పులిచింతల గేట్లు కొట్టుకుపోతే కనీసం రిపేర్లు చేయించలేదన్నారు. తెలుగుదేశం పార్టీ హయాంలో కోస్తాంధ్రలో ప్రాజెక్టుల కోసం రూ. 21, 442 కోట్లు ఖర్చు పెట్టారని.. కానీ వైసీపీ హయాంలో కేవలం రూ. 4375 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టారన్నారు. ఇది కూడా నిర్వహణ ఖర్చుల కోసమేనని.. నిర్మాణాలన్నీ పడకేశాయన్నారు. ప్రాజెక్టులను అలా వదిలేసి ప్రజాద్రోహం చేశారని మండిపడ్డారు. నాలుగేళ్లలో ప్రాజెక్టుల్లో నాలుగు శాతం పనులే చేయడం సిగ్గు చేటన్నారు. కోస్తాంధ్ర పరిధిలో 96 ప్రాజెక్టుల పనులు టీడీపీ హయాంలో ప్రారంభిస్తే వైసీపీ వచ్చాక వాటన్నింటినీ ప్రి క్లోజర్ చేశారన్నారు. పోలవరం కుడి కాలువ మట్టిని దోచుకున్నారన్నారు. ఏపీలోని 69 నదులను అనుసంధానం చేయడం ముఖ్యమన్నారు. ఈ అనుసంధాన ప్రక్రియ పూర్తైతే.. నీటి సమస్యే ఉండదని తెలిపారు. ఉత్తరాంధ్రలో వంశధార, నాగావళి ప్రధాన నదులు.. వీటి కింద అనేక నదులు ఉన్నాయన్నారు. ఉత్తరాంధ్రలో నదులను అనుసంధానం చేసేలా ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్టు చేపట్టామని తెలిపారు. వంశధార – గోదావరి నదులను అనుసంధానం చేయొచ్చు.. కానీ జగన్ ప్రభుత్వం ఈ ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేసిందని మండిపడ్డారు. వైఎస్ జగన్ ముఖ్యమంత్రి అయిన రోజు నుంచి రాష్ట్రంలోని ప్రాజెక్టులన్నీ పడకేశాయని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రాజెక్టులకు నిధులు విడుదల చేయకుండా, కమిషన్ల కక్కుర్తితో టెండర్లు పిలిచించి..తనకు కావలసిన కాంట్రాక్టర్లకు వందల కోట్ల రూపాయలు చెల్లించారని ఆరోపించారు.

ప్రీ క్లోజర్ చేస్తూ, అయిదేళ్లపాటు టెండర్లే పిలవకూడదంటూ జీవో జారీ చేశారన్నారు. ప్రెస్ మీట్ పెడుతున్నానని.. ప్రాజెక్టులపై సీఎస్ హడావుడి సమీక్ష పెట్టారని తెలిపారు. సీఎం జగన్, మంత్రి లేకుండానే ప్రాజెక్టులపై సమీక్షించారన్నారు. “ఇరిగేషన్ మంత్రి ఉన్నారు కానీ..

అంబోతులా అరుస్తాడు తప్ప ఏం చేయడు..?. కనకపు సింహాసనంపై శునకాన్ని కూర్చొపెట్టినట్టే ఉంది. ఈ ఏడాది చివర్లో ఏదో ఐదు ప్రాజెక్టులు ప్రారంభిస్తార ట. ప్రాజెక్టులకు నిధులు కేటాయించకుండా నిర్మాణం ఎలా పూర్తి చేస్తారు..?” అంటూ చంద్రబాబు నాయుడు తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ప్రాజెక్టుల నిర్వహణ కూడా చేయలని చెత్త ప్రభుత్వమన్నారు. జగన్ రెడ్డి పేదలకు పెత్తందార్లుకు పోరాటం అంటూ స్లోగనర్లు ఇస్తున్నారని... ఇరిగేషన్ ప్రాజెక్టులు పూర్తి చేసుంటే పేదలకు మేలు జరిగేది కదా అని ప్రశ్నించారు.

# గాజాలో పౌర మరణాలను ఐరాసలో ఖండించిన భారత్..




ఇజ్రాయెల్-హమాస్ యుద్ధం లో పౌర మరణాలపై భారత్ తన వైఖరిని ఐరాసలో పునరుద్ఘాటించింది. యుద్ధంలో అమాయకులు ప్రాణాలు కోల్పోవడం తమకు ఏమాత్రం ఆమోదయోగ్యం కాదని వెల్లడించింది. పశ్చిమాసియాలో ప్రస్తుత పరిస్థితిపై ఐరాస జనరల్ అసెంబ్లీ సమావేశంలో భారత శాశ్వత ప్రతినిధి రుచిరా కాంబోజ్ మాట్లాడారు. “ప్రస్తుతం ఇజ్రాయెల్-హమాస్ మధ్య జరుగుతున్న యుద్ధం.. చిన్నారులు, మహిళలు సహా పెద్ద ఎత్తున పౌరుల ప్రాణాలను బలి తీసుకొంది. ఫలితంగా భారీ మానవీయ సంక్షోభం తలెత్తింది. పౌర మరణాలను మేము తీవ్రంగా ఖండిస్తున్నాం. అక్టోబర్ 7న ఇజ్రాయెల్‌పై ఉగ్రదాడే దీనంతటికి కారణమని మాకు తెలుసు. ఆ దిగ్భ్రాంతికర దాడిని కూడా ఖండిస్తున్నాం. ఉగ్రవాదాన్ని ఏమాత్రం ఉపేక్షించకపోవడమే భారత్ వైఖరి. పాలస్తీనా, ఇజ్రాయెల్ సహా ఈ ప్రాంతంలోని నాయకులతో భారత్ నిరంతరం టచ్‌లో ఉంది. జీ20, బ్రిక్స్, గ్లోబల్ సౌత్ సదస్సులో మా వైఖరి వెల్లడించాం. సంక్షోభ ప్రభావిత ప్రజలకు మేం సాయాన్ని కొనసాగిస్తాం. భద్రతా మండలి చేసిన 2720 తీర్మానం మానవీయ సాయాన్ని బలోపేతం చేస్తుందని విశ్వసిస్తున్నాం. ఇప్పటికే భారత్ 70 టన్నుల సామగ్రిని పాలస్తీనా ప్రజలకు అందించింది. వీటిల్లో 16.5 టన్నుల ఔషధాలు, వైద్య పరికరాలున్నాయి. కేవలం చర్చల ద్వారానే పరిష్కారం లభిస్తుందని ఈ సంక్షోభం మొదలైన తొలి రోజు నుంచి భారత్ చెబుతోంది. శాంతియుత, సుస్థిర పరిష్కార సాధనకు కట్టుబడి ఉన్నాం. ‘రెండు దేశాల పరిష్కార’ మార్గాన్ని బలంగా నమ్ముతున్నాం. అర్థవంతమైన చర్చల ద్వారానే ఇది సాధ్యం” అని భారత ప్రతినిధి పేర్కొన్నారు. ఇజ్రాయెల్-హమాస్ యుద్ధం విషయంలో భారత్ ఆచితూచి వ్యవహరిస్తోంది. తొలుత యుద్ధాన్ని తక్షణమే ఆపేయాలని కోరుతూ జోర్డాన్ ప్రవేశపెట్టిన తీర్మానంపై ఓటింగ్‌కు భారత్ గైర్హాజరైంది. ఆ తర్వాత గాజాలో కాల్పుల విరమణ పాటించాలనే డిమాండుతో డిసెంబర్‌లో ప్రవేశపెట్టిన తీర్మానానికి మద్దతు పలికింది.

## మాల్దీవులు-భారత్ వివాదం

# ముగియాలంటే ఇదే మార్గం..!



మాలే: భారత్-మాల్దీవుల మధ్య నెలకొన్న ప్రతిష్టంభనను పరిష్కరించడంపై ఆ దేశ ప్రతిపక్ష నాయకుడు, డెమోక్రాటిక్ పార్టీ ఛైర్‌పర్సన్ ఫయ్యాజ్ ఇస్మాయిల్ చక్కని ఫార్ములా సూచించారు. ప్రధాని నరేంద్ర మోదీపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై కఠిన వైఖరి ప్రదర్శించాలని ప్రభుత్వాన్ని కోరారు. సోషల్ మీడియా ద్వారానే ఇద్దరి వ్యక్తులు వివాదం రెండు దేశాల మధ్య వివాదంగా మారిందని అన్నారు. ‘భారత్-మాల్దీవుల మధ్య వివాదం ప్రభుత్వాలను దాటిపోయింది. సోషల్ మీడియా ద్వారానే ఇరుదేశాల సామాన్య ప్రజలకు కూడా ఈ అంశం చేరింది. ఇరుపక్షాల నుంచి వాదించుకుంటున్నారు. ఒకరినొకరు అవమానించుకుంటున్నారు. ప్రధాని మోదీపై అవమానకర వ్యాఖ్యలు చేయడంలో ప్రభుత్వానికి ఎలాంటి ఉద్దేశం లేదని మనం స్పష్టంగా తెలియజేయాలి. ప్రభుత్వంలో స్థానం కల్పించిన వ్యక్తుల వ్యక్తిగత అభిప్రాయలు మాత్రమేనని ఇరుపక్షాలకు తెలిపేలా చర్యలు తీసుకోవాలి’ అని ఆయన అన్నారు. ప్రస్తుతం జరుగుతున్న వివాదం ఇరుదేశాల మధ్య సంబంధాలను, ఆర్థిక ప్రయోజనాలను దెబ్బతీస్తుందా? అని అడిగిన ప్రశ్నకు.. ఈ సమస్య ఇరుదేశాల ఆర్థిక ప్రయోజనాలకు మించినదని అన్నారు. ఎన్నో ఏళ్లుగా గత ప్రభుత్వ నేతలు ఇండియా-మాల్దీవుల మధ్య మంచి బంధాలను ఏర్పరిచారని తెలిపిన ఇస్మాయిల్.. కేవలం ఇద్దరు వ్యక్తులు రెండు మెసేజ్‌లతో చెడగొట్టారని మండిపడ్డారు. ఇరుదేశాల మధ్య సత్సంబంధాలు మళ్లీ నెలకొల్పడంపైనే ఆయన ఆందోళన వ్యక్తం చేస్తున్నట్లు చెప్పారు. ఇరుదేశాల్లో జాతీయవాదులు వైరుధ్యంగా మాట్లాడవచ్చు. భారత్ పాత్ర లేకుండానే మాల్దీవులు రాణించగలదని, అలాగే.. మాల్దీవులు చిన్న దేశం అని ఇరుపక్షాలు చెప్పవచ్చు. కానీ ఇది సరైన విధానం కాదు. ఇరుదేశాల మధ్య సత్సంబంధాలు నెలకొల్పుకోవడం మాత్రమే ప్రధానం.’ అని ఇస్మాయిల్ అన్నారు. మాల్దీవుల ప్రస్తుత అధ్యక్షుడు మహమ్మద్ ముయిజ్జు చైనా పర్యటనపై స్పందించిన ఇస్మాయిల్.. ప్రభుత్వాలు మారినప్పుడు విదేశాంగ విధానం మారడం సహజమేనని చెప్పారు. గత తమ ప్రభుత్వంలో భారత్‌కు మొదటి ప్రాధాన్యం ఇచ్చాం.. ప్రస్తుత ప్రభుత్వం చైనాకు మొదటి ప్రాధాన్యం ఇవ్వడంలో సమస్యేమి లేదని అన్నారు. ఒక్క ఇజ్రాయెల్ తప్పా.. ప్రపంచంలో అన్ని దేశాలతో మాల్దీవులు మంచి సంబంధాన్నే కొనసాగిస్తుందని చెప్పుకొచ్చారు.

# ప్లాట్ల రిజిస్ట్రేషన్‌కు సాంకేతిక ఇబ్బందులు



అమరావతి:రెవెన్యూ కార్యాలయానికి వెళ్లి సరిచేసుకోవాలని సూచిస్తున్నారు. రైతులు సీఆర్‌డీఏకి భూసమీకరణ కింద బదలాయించినందున సదరు భూములు మొత్తం సీఆర్‌డీఏ కిందికి వెళ్లినందున వారి నుంచి లేఖ తీసుకురావాలని రెవెన్యూ వారు చెబుతున్నారు. అన్ని అంశాలకు సంబంధించి సీఆర్‌డీఏ యంత్రాంగం లేఖలు ఇవ్వకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. అటు ఇటు తిరగలేక రైతులు అష్టకష్టాలు పడుతున్నారు. అప్పుడు స్వాగతం.. ఇప్పుడు సమస్యలు: రాజధాని అమరావతి నిర్మాణానికి భూములు ఇచ్చిన సమయంలో అప్పటి ప్రభుత్వం రైతులకు అన్ని అంశాల్లోనూ పూర్తిగా సహకరించింది. 9.3 కింద రైతుల నుంచి భూసమీకరణ విధానంలో భూములు తీసుకుంది. 9.14 కింద సీఆర్‌డీఏ, రైతులతో ఒప్పందం చేసుకుంది. 9.18 కింద భూములు ఇచ్చిన రైతులకు నివాస, వాణిజ్య ప్లాట్లు కేటాయించింది. అప్పట్లోనే రైతులకు ప్లాట్లను రిజిస్ట్రేషన్ సైతం చేసింది. ఈ క్రమంలో రైతులు భూములకు సంబంధించి ధ్రువపత్రాలను సీఆర్‌డీఏకు అప్పగించారు. అప్పట్లో కొందరు ప్లాట్లను వివిధ కారణాలతో రిజిస్ట్రేషన్ చేసుకోలేదు. వారంతా ఇప్పుడు సీఆర్‌డీఏ అధికారుల వద్దకు సాంకేతిక కారణాలు సాకుగా చూపి రిజిస్ట్రేషన్ చేయకుండా తిప్పించుకుంటున్నారు. దీనిపై రాజధాని రైతులు మండిపడుతున్నారు. సీఆర్‌డీఏ అధికారులకు ఎంతభూమి ఇచ్చామో ఆ మేరకు ప్లాట్లు కేటాయిస్తూ వారే 9.18 ధ్రువపత్రాలు ఇచ్చారు. ఆ మేరకు ఇప్పుడు రిజిస్ట్రేషన్ చేయమంటే రెవెన్యూ నుంచి ధ్రువ పత్రాలు, డిజిటల్ సిగ్నేచర్, విస్తీర్ణంలో తేడాలు అంటూ ఇబ్బందులు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై తుళ్లూరు లేఖ తెస్తే ఆ మేరకు రికార్డులను పరిశీలించి నమోదుకు చర్యలు తీసుకుంటున్నామ న్నారు. రాయపూడి గ్రామంలో నాకు కొంత భూమి ఉంది. రాజధాని నిర్మాణానికి భూమిని సీఆర్‌డీఏకి అప్పగించాం. భూమికి ప్రతిఫలంగా వచ్చే ప్లాట్లను సీఆర్‌డీఏ 600, 390 గజాల నివాస ప్లాట్లు, 420 గజాల వాణిజ్య ప్లాట్లను కేటాయిస్తూ 9.18 ఇచ్చింది. అప్పటి నుంచి కౌలు చెల్లిస్తున్నారు.

# బుల్లెట్ రైలు కోసం పూర్తైన భూసేకరణ

ముంబై-అహ్మదాబాద్ బుల్లెట్ రైలు ప్రాజెక్టు గురించి రైల్వే మంత్రి అశ్వనీ వైష్ణవ్ కీలక అప్‌డేట్ వెల్లడించారు. ఇంతకాలం ఈ ప్రాజెక్టు జాప్యానికి కారణమైన ప్రధాన అడ్డంకి తొలగిందని చెప్పారు. ఈ ప్రాజెక్టుకు అవసరమైన భూసేకరణ ప్రక్రియ పూర్తయిందని చెప్పారు. గుజరాత్, మహారాష్ట్ర, దాద్రానగర్ హవేలీలలో ఈ ప్రాజెక్టుకు సంబంధించి 100శాతం భూసేకరణ పూర్తయినట్లు నేషనల్ హైస్పీడ్ రైల్ కార్పొరేషన్ లిమిటెడ్ సోమవారం ప్రకటించింది. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టుకు అవసరమైన 1389.49 హెక్టార్ల భూమిని సేకరించినట్లు చెప్పారు. మొత్తం భూమిలో గుజరాత్ 951.14 హెక్టార్లు, దాద్రానగర్ హవేలీలో 7.90 హెక్టార్లు, మహారాష్ట్రలో 430.45 హెక్టార్లు చొప్పున సేకరించినట్లు ఆయన తెలిపారు. ఈ మేరకు సేకరించిన భూమికి సంబంధించిన గణాంకాలతో ఉన్న ఓ చార్ట్‌ను ఆయన సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పంచుకున్నారు.



వాస్తవానికి ఈ ప్రాజెక్టు 2022లోనే పూర్తి కావాల్సి ఉన్నప్పటికీ, భూసేకరణలో సమస్యల కారణంగా నిలిచింది.

# 14 వేలకే లెనోవా కొత్త ట్యాబ్.. ఫీచర్లివే..!



ఎలక్ట్రానిక్ ఉత్పత్తుల సంస్థ లెనోవా ‘కన్స్యూమర్ ఎలక్ట్రానిక్ షో 2024ను ప్రారంభించింది.లెనోవా ట్యాబ్ ఎమ్10కు వచ్చిన ఆదరణతో అదే సిరీస్‌లో కొత్త ట్యాబ్‌ను లాంచ్ చేసింది. లెనోవా ట్యాబ్ ఎమ్11 పేరిట దీన్ని ఆవిష్కరించింది. రెండు ఆండ్రాయిడ్ అప్‌గ్రేడ్‌లు, నాలుగు సంవత్సరాల పాటు సెక్యూరిటీ అప్‌డేట్లు అందిస్తున్నట్లు లెనోవా ప్రకటించింది. లెనోవా ట్యాబ్ ఎమ్11 రెండు వేరియంట్లలో లభిస్తుంది. 4జీబీం128జీబీ వేరియంట్ ధర రూ.14,900గా కంపెనీ నిర్ణయించింది. 8జీబీం128జీబీ వేరియంట్ ధరను మాత్రం వెల్లడించలేదు. లునా గ్రే, సిఫోమ్ గ్రీన్ రంగుల్లో అందుబాటులో ఉండనుంది. ఏప్రిల్ నుంచి అమెరికాలో విక్రయాలు ప్రారంభం కానున్నాయని కంపెనీ తెలిపింది. భారత్‌లోకి ఎప్పుడు తీసుకొస్తారనే విషయాన్ని మాత్రం వెల్లడించలేదు. ఆండ్రాయిడ్ 13తో ఈ ట్యాబ్ పనిచేస్తుంది. మీడియాటెక్ హీలియో జీ88 ప్రాసెసర్ ఉపయోగించారు. 90 హెర్జ్ రిఫ్రెష్ రేట్‌తో 11 అంగుళాల ఫుల్ హెచ్‌డీ ఐపీఎస్ ఎల్‌సీడీ డిస్‌ప్లే ఇస్తున్నారు. వెనుకవైపు 13 ఎంపీ రియర్ కెమెరా, ముందుభాగంలో 8 ఎంపీ సెల్ఫీ కెమెరా అమర్చారు. 7,040%పాూష్ట్ర% బ్యాటరీతో వచ్చే ఈ ట్యాబ్ ఫాస్ట్ ఛార్జింగ్‌కు సపోర్ట్ చేస్తుంది. మైక్రో ఎస్‌డీ కార్డ్ ద్వారా స్టోరేజీని 1 టీబీ వరకు పెంచుకోవచ్చని కంపెనీ తెలిపింది. లెనోవా కొత్త ట్యాబ్‌లో మల్టీ టాస్కింగ్‌కు సదుపాయం ఉంది. ఒకే సమయంలో సినిమా చూడొచ్చు అలాగే నోట్స్ రాసుకోవచ్చు. ఈ ట్యాబ్ ‘లెనోవా పెన్’కు సపోర్ట్ చేస్తుంది. అయితే పెన్ మాత్రం విడిగా కొనుగోలు చేయాల్సి ఉంటుంది. జాక్, బ్యూటూత్ యూఎస్‌బీ టైప్-సి పోర్ట్ వంటి సదుపాయాలు ఇందులో ఉన్నాయి.

# రెండో హెూమ్ లోన్.. ఆర్థికంగా సిద్ధంగా ఉన్నారా?

ఆర్థిక లక్ష్యాల అద్దె రూపంలో లేదా ధర పెరిగిన తర్వాత అమ్మి డబ్బు ఆర్జిస్తారు. ఈ క్రమంలో కొంత మంది రెండోసారి గృహ రుణంతీసుకునేందుకు సిద్ధపడతారు. అలాంటప్పుడు ఏయే అంశాలను పరిగణనలోకి తీసుకోవాలి? రెండోసారి రుణం తీసుకోవడం సరైన నిర్ణయమేనా? చూద్దాం.. రెండో ఇల్లు కొనాలనుకోవడం జీవితంలో కీలక నిర్ణయం. దీనికోసం కచ్చితమైన ప్రణాళికతో ముందుకెళ్లాలి. ఆర్థిక సంసిద్ధతను సమీక్షించుకోవాలి. ఎందుకు కొంటున్నారు? ఖర్చులు, ఆదాయం.. వంటి విషయాల్లో స్పష్టమైన అవగాహన ఉండాలి. ఆర్థిక లక్ష్యాలు, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా మీ నిర్ణయం ఉండాలి. రెండోసారి గృహ రుణం తీసుకోవాలనే నిర్ణయం వెనుక అవసరం ఏంటో సమీక్షించుకోవాలి. మీ లక్ష్యం స్పష్టంగా ఉండాలి. రెండో ఇల్లును అద్దె ఆదాయం కోసం కొంటున్నారా? లేదా ధర పెరిగిన తర్వాత విక్రయించి సొమ్ము చేసుకుంటారా? సెలవుల్లో సరదాగా గడపడానికి వాడుకోవాలనుకుంటున్నారా? కుటుంబం పెద్దదవుతున్న నేపథ్యంలో అవసరాలకు అనుగుణంగా తీసుకుంటున్నారా? అనే అంశంపై స్పష్టత ఉండాలి. అందుకు అనుగుణంగా ప్లాన్ చేసుకోవాలి. రెండోసారి గృహ రుణం (%నశీవవ ాఞబఅ%) తీసుకోవడం వల్ల ఆర్థికంగా అనేక పర్యవసానాలు ఉంటాయి. అందుకే ఈ ప్రశ్నలు మీకు మీరే సంధించుకొని సమీక్షించుకోవాలి. ఇప్పటికే ఉన్న రుణాలను ఎంత వరకు తీర్చారు? ఇంకా ఎంత బకాయి ఉంది? వాటిని తీర్చేందుకు ఆదాయ వనరులేంటి? స్థిరమైన ఆదాయ మార్గం ఉందా? కొత్త రుణాన్ని చెల్లించేందుకు అది సరిపోతుందా?డౌన్‌పేమెంట్ కోసం కావాల్సిన డబ్బు చేతిలో ఉందా? రుణం తీసుకునే సమయంలో అనుకోకుండా ఏమైనా అదనపు రుసుములు చెల్లించాల్సి వస్తే భరించే సామర్థ్యం ఉందా? రుణ గడువు, వడ్డీరేటుపై ప్రధానంగా దృష్టి సారించాలి. సమంజసంగా ఉంటేనే ముందుకెళ్లాలి. ఈ రెండే రుణం తీర్చడంలో



కీలక పాత్ర పోషిస్తాయి. వివిధ బ్యాంకులు, బ్యాంకింగేతర సంస్థలను సంప్రదించాలి. ఏవి మెరుగైన షరతులతో రుణాన్ని ఇస్తాయో చూడాలి. పేరున్న సంస్థల్ని ఎంచుకుంటే భవిష్యత్‌లో ఇబ్బందులు ఉండకపోవచ్చు! రెండోసారి గృహ రుణం (%నశీవవ ాఞబఅ%) తీసుకోవడం వల్ల పన్నుల విషయంలో ఎలాంటి పర్యవసానాలు ఉంటాయో చూసుకోవాలి. రెండో ఇంటిని తీసుకునేటప్పుడు అది ఏ ప్రాంతంలో ఉందనేది చాలా కీలకం. చుట్టూ సరైన వసతులు ఉంటేనే ప్రయోజనకరం. అప్పుడే అద్దె ఆదాయానికి ఢోకా ఉండదు. భవిష్యత్‌లో అమ్మినా మంచి ధర పలుకుతుంది. లేదంటే ఆర్థిక భారంగా పరిణమిస్తుంది. ఎంత పక్కాగా ముందుకెళ్లినా.. ప్రత్యామ్నాయ ప్రణాళికలూ ఉండాల్సిందే. భవిష్యత్‌లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలి. ఊహించని పరిణామాల వల్ల భవిష్యత్‌లో ఆదాయ మార్గాలు తగ్గిపోవచ్చు. అప్పుడు రుణం తిరిగి చెల్లించడం కష్టమైపోతుంది. లేదా చట్టపరంగా ఏమైనా చిక్కులు రావొచ్చు. కొత్త ఇంటి నిర్వహణకూ ఖర్చులుంటాయి.

# రెనో నుంచి 5 కొత్త వేరియంట్లు




ఫ్రెంచ్ వాహన తయారీ సంస్థ రెనో.. తన క్విడ్, ట్రైబర్, కైగర్ మోడళ్లలో 5 కొత్త వేరియంట్లను మంగళవారం దేశీయ విపణిలోకి విడుదల చేసింది. వీటి ధరల శ్రేణి రూ.4.69-10.99 లక్షలు (ఎక్స్-షోరూమ్). మరింతమంది వినియోగదార్లను ఆకట్టుకునేందుకు ఈ వేరియంట్లను తీసుకొచ్చినట్లు కంపెనీ తెలిపింది. దేశంలో వాహనాలకు గిరాకీ పెరుగుతున్నందున, వచ్చే మూడేళ్లలో మరో 5 కొత్త కార్లను దేశీయ మార్కెట్లోకి ప్రవేశపెడతామని రెనో ఇండియా ఆపరేషన్స్ కంట్రీ సీఈఓ, ఎండీ వెంకట్రామ్ మామిళ్లపల్లి వెల్లడించారు. ఇందులో సరికొత్త మోడళ్లతో పాటు కైగర్, ట్రైబర్‌లలో తదుపరి తరం వాహనాలు ఉంటాయని వివరించారు. ఈ ఏడాది రెండంకెల వృద్ధి ఆశిస్తున్నాం: గత ఏడాది సంస్థ అనేక సవాళ్లను ఎదుర్కోవడంతో విక్రయాలు తగ్గాయి. ఈ ఏడాది వ్యాపారం పుంజుకోవచ్చనే అభిప్రాయాన్ని వెంకట్రామ్ వ్యక్తం చేశారు. గత ఏడాది సంస్థ దేశీయ విపణిలో 49,000 వాహనాలను విక్రయించింది. 28,000 కార్లను అంతర్జాతీయ విపణికి ఎగుమతులు చేసింది. ఈ ఏడాది రెండంకెల వృద్ధిపై దృష్టి సారించామని,ప్రస్తుత ఉత్పత్తుల శ్రేణిలో కొత్త వేరియంట్లు తీసుకొచ్చామని వెంకట్రామ్ వెల్లడించారు.

# ఐటీ కంపెనీలకు కార్మిక శాఖ మంత్రి కీలక సూచనలు

ఉద్యోగ భద్రత, ఉద్యోగులతో వ్యవహరిస్తున్న తీరుకు సంబంధించి ఐటీ కంపెనీలకు కర్ణాటక రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి సంతోష్ లాడ్ కీలక సూచనలు చేశారు. ‘ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్’ తాజా ఇంటర్వ్యూలో ఆయన ఐటీ ఉ?ద్యోగుల సమస్యలను ప్రస్తావించారు. ఐటీ పరిశ్రమకు ప్రధాన కేంద్రమైన బెంగళూరు సహా కర్ణాటక రాష్ట్రంలో దాదాపు 18 లక్షల మంది ఐటీ రంగంలో పనిచేస్తున్నారు. రాష్ట్రంలోని ఐటీ సంస్థలకు ఇప్పటివరకూ ఉన్న మినహాయింపులు తొలగించి వాటిని తమ పరిధిలోకి తీసుకురావాలని ఆ రాష్ట్ర కార్మిక శాఖ ఆలోచిస్తోంది. ఈ ఆలోచన ఇప్పుడు ఏ స్థితిలో ఉందని ప్రశ్నించినప్పుడు దీనిపై ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఐటీ-బీటీ, పరిశ్రమలతో సహా సంబంధిత మంత్రులతో మాట్లాడుతామని సంతోష్ లాడ్ బదులిచ్చారు. ఐటీ సంస్థలు కూడా తమ ఉద్యోగులతో వ్యవహరించే విధానాన్ని పరిశీలించుకోవాలని సూచిం చారు. తమ కంపెనీలు రాత్రిపూట ఈ-మెయిల్ ఐడీలను బ్లాక్ చేయడం, తోటి ఉద్యోగులతో కమ్యూనికేట్ చేయకుండా ఆపడం వంటివి చేస్తున్నాయని చాలా మంది ఉద్యోగులు తమ దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు. కానీ వారికి సహాయం చేసే యంత్రాంగం ప్రస్తుతం తమ వద్ద లేదన్నారు. అలాగే ఐటీ ఉద్యోగులు తమ ఉ



ద్యోగ భద్రత గురించి ఆందోళన చెందుతు న్నారని పేర్కొన్నారు. కంపెనీలపై అజమాయిషి చూపించడం తమ ఉద్దేశం కాదని, కార్మిక చట్టాలు ముఖ్యమని అర్థం చేసుకోవాలని స్పష్టం చేశారు.

ఐటీ కంపెనీ అయినంత మాత్రాన రాత్రికి రాత్రే ఉద్యోగులను తొలగించడం సరికాదన్నారు. ఈ వైఖరి మారాలని సూచిం చారు. ఐటీ కంపెనీలు గ్రాట్యుటీ, కనీస వేతనాలతో సహా అన్ని ఇతర నిబంధనలకు కట్టుబడి ఉంటున్నాయని, తమ ఆందోళన అంతా ఉద్యో గులను తొలగిస్తున్న విధానాలపై మాత్రమేనని స్పష్టం చేశారు.

## యశ్‌కు జోడీగా కరీనాకపూర్. క్లారిటీ ఇచ్చిన బెబో టీమ్.!



'కేజీఎఫ్' సిరీస్ చిత్రాలతో పాన్ ఇండియా వైడ్‌గా తిరుగులేని స్టార్‌డమ్‌ను సంపాదించుకున్నాడు కన్నడ స్టార్ హీరో యష్. అయితే 'కేజీఎఫ్–2' తర్వాత యష్ చేయబోయే సినిమా ఎలా ఉంటుందోనని.. ఏ జానర్‌లో సినిమా చేస్తాడో అని దేశవ్యాప్తంగా అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలోనే యష్ తన తదుపరి ప్రాజెక్ట్ 'యష్–19' ను అనౌన్స్ చేసిన విషయం తెలిసిందే. యాశ్ 19గా తెరకెక్కనున్న ఈ సినిమాకు సంబంధించి మేకర్స్? తాజాగా టైటిల్?ను రివీల్? చేశారు. 'టాక్సిక్'అనే పేరుతో ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానున్నట్లు చిత్ర బృందం ఓ స్పెషల్ వీడియో ద్వారా అనౌన్స్? చేసింది. ఇక ఈ మూవీకి జాతీయ అవార్డు గ్రహీత గీతూ మోహన్ దాస్ దర్శకత్వం వహిస్తుండగా.. కేవీన్‌ఎన్ ప్రొడక్షన్స్ నిర్మిస్తుంది. ప్రస్తుతం ప్రీ ప్రోడక్షన్ పనుల్లో బిజీగా ఉన్న ఈ చిత్రం త్వరలోనే షూటింగ్ ప్రారంభించనుంది. అయితే ఈ మూవీలో హీరోయిన్‌గా ఎవరు నటిస్తున్నారు అనే విషయంపై ఇంకా క్లారిటీ రాలేదు.

## నయనతార సినిమాను చుట్టుముడుతున్న వివాదాలు..



లేడీ సూపర్‌స్టార్ నయనతార నటించిన అన్నపూరణి సినిమాపై వివాదాలు మరింత ముదురుతున్నాయి. హిందువుల మనోభావాలు దెబ్బతినేలా ఈ సినిమా ఉందంటూ పలు హిందూ సంఘాలు చిత్రబృందంపై మండిపడుతున్నారు. వాళ్లపై పోలీసులకు ఫిర్యాదు కూడా చేస్తున్నారు. ఇప్పటికే శివసేన మాజీ నేత రమేశ్ సోలంకి మహారాష్ట్ర పోలీసులకు ఫిర్యాదు చేయగా.. తాజాగా మధ్యప్రదేశ్‌లోని జబల్‌పూర్‌లోనూ కేసు నమోదయ్యింది. అన్నపూరణి సినిమాలో ప్రధాన పాత్రలో నటించిన నయనతార, డైరెక్టర్ నీలేశ్ కృష్ణ, నిర్మాతలు జతిన్ సేథి, ఆర్ రవింద్రన్‌తో పాటు నెట్‌ఫ్లిక్స్ ఇండియా కంటెంట్ హెడ్ మోనికా షెర్గిల్‌పై జబల్‌పూర్‌లోని ఒంటి పీఎస్‌లో కేసు నమోదైంది. రాముడిని కించపరచడంతో పాటు లవ్ జిహాద్‌ను ప్రోత్సహించేలా సినిమా ఉందని హిందూ సేవా పరిషత్ ఇచ్చిన ఫిర్యాదుతో ఈ కేసు నమోదు చేశారు.


## 'సైంధవ్' తర్వాత ఇలాంటి సినిమాలు
# మరిన్ని వస్తాయి: వెంకటేశ్



శైలేశ్ కొలను దర్శకత్వంలో తెరకెక్కిన వెంకటేశ్ 75వ చిత్రం 'సైంధవ్' ఈ నేపథ్యంలో వెంకటేశ్ విలేకర్లతో ముచ్చటించారు. ఈ సినిమా విశేషాలను పంచుకున్నారు. ఒత్తిడి ఏమీ లేదు. 75 అనేది నంబర్ మాత్రమే. కెరీర్‌లో 50, 75, 100 నంబర్లు సహజంగానే ఒక మైల్ స్టోన్‌లా అనుకోవచ్చు. నాకు ప్రతి సినిమా ప్రత్యేకమే. కష్టపడి పని చేయాలి. ఇంకా చాలా దూరం ప్రయాణించాలి. తండ్రీ కూతుళ్ల సెంటిమెంట్. రెగ్యులర్‌గా కాకుండా కథకు అవసరమయ్యే ఎమోషనల్ యాక్షన్ సీక్వెన్స్‌లు ఉన్నాయి. యాక్షన్ చాలా సహజంగా ఉంది. ఇది నాకు ఒక డిఫరెంట్ బ్యాక్ డ్రాప్ మూవీ అవుతుందనిపించింది. దర్శకుడు శైలేశ్ కొలనుతో పనిచేయడం మంచి అనుభూతినిచ్చింది. పిల్లలతో కలసి పని చేయడం నాకు చాలా ఇష్టం. బేబీ సారా చాలా చురుగ్గా ఉంటుంది. అద్భుతంగా నటించింది. దర్శకుడు శైలేశ్ మంచి కథతో వచ్చారు. ఒకసారి ప్రాజెక్ట్ మొదలుపెట్టాక.. అసిస్టెంట్ డైరెక్టర్‌గా టీంతో కలిసిపోతాను. సాధారణమైన చర్చలు సహజంగానే జరుగుతుంటాయి. ఎక్కడైనా మెరుగుపరిచే అవకాశం ఉందనిపిస్తే చెబుతాను. 'సైంధవ్' చాలా మంచి కథ. కొత్తగా ఉంటుంది. క్లైమాక్స్ సినిమాకే హైలైట్. భావోద్వేగంతో పాటు యాక్షన్ సీక్వెన్స్‌లను కూడా చాలా బాగా డిజైన్ చేశారు. నాకు సహజంగానే సౌండ్ వింటే కాళ్ళు ఆడుతాయి. 'వాసు'లో పాట వినేసరికి అలా వచ్చేసింది. ఆ బీట్ అలాంటిది (నవ్వుతూ). లేదు. రెండూ పూర్తి భిన్నమైనవి. 'సైంధవ్' తర్వాత ఈ తరహాలో ఇంకొన్ని కథలు వచ్చే అవకాశం ఉంది. నవాజుద్దీన్ సిద్ధిఖీతో పని చేయడం చాలా మంచి అనుభూతి. మంచి నటుడు.

ఆయన సినీ ప్రయాణం చాలా విలక్షణంగా సాగుతోంది. 'సైంధవ్'లో అద్భుతంగా నటించారు. ఇందులో ప్రతి పాత్రకు ప్రత్యేక ప్రాధాన్యం ఉంది. సంతోష్ నారాయణ్ మంచి సంగీతాన్ని అందించారు. నేపథ్య సంగీతం అందరినీ ఆకట్టుకుం టుంది. పాటలు అద్భుతంగా వచ్చాయి. లిరిక్స్ కూడా చాలా చక్కగా కుదిరాయి.అది ఎలా అని తెలుసుంటే అందరికీ చెప్పేవాడిని (నవ్వుతూ). నిజంగా నాకు తెలీదు. చిన్నప్పటి నుంచి ఎవరికీ అసౌకర్యం కలిగించకూ డదనే మనస్తత్వం నాది. స్కూల్, కాలేజీలో కూడా ఇలానే ఉండేవాడిని. 'సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు' సీక్వెల్ చేసే ఆలోచన ఉందా ? ఈ మధ్య ఫ్యాన్ మేడ్ పోస్టర్ చూశా. చాలా బాగుంది.

# మోహన్‌లాల్ క్రేజ్‌కు ఫిదా..



ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో వన్ ఆఫ్ ది లీడింగ్ స్టార్ హీరోల్లో టాప్‌లో ఉంటాడు మలయాళ హీరో మోహన్ లాల్ కుర్ర హీరోలు సైతం పోటీప డలేని విధంగా బ్యాక్ టు బ్యాక్ సినిమాలు లైన్‌లో పెట్టి టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలుస్తున్నాడు. మోహన్ లాల్ టైటిల్ రోల్ పోషిస్తున్న చిత్రాల్లో ఒకటి మలైకోట్టై వాలిబన్ లిజో జోష్ పెల్లిస్సెరీ డైరెక్ట్ చేస్తున్న ఈ చిత్రం రిపబ్లిక్ డే కానుకంగా జనవరి 25న గ్రాండ్‌గా విడుదల కానుంది. తాజాగా ఎవరూ నమోదు చేయలేని అరుదైన ఫీట్‌తో ప్రేక్షకుల ముందుకొచ్చాడు. మలైకోట్టై వాలిబన్ యూకేలో భారీ స్థాయిలో విడుదలవుతోంది. ఓపెనింగ్ వీక్ 175o థియేటర్లలో విడుదలవుతూ హాట్ టాపిక్‌గా నిలుస్తోంది. యూకేలో పెద్ద సంఖ్యలో థియేటర్లలో విడుదలవుతున్న మలయాళ సినిమాగా రికార్డుల్లోకెక్కింది. ట్రైలర్ నెక్ట్స్ వీకెండ్‌లో విడుదల కానున్నట్టు సమాచారం. పీరియాడిక్ డ్రామా నేపథ్యంలో వస్తోన్న ఈ చిత్రం నుంచి లాంచ్ చేసిన ప్రీ లుక్, ఫస్ట్ లుక్ పోస్టర్లు నెట్టింట హల్ చల్ చేస్తూ.. సినిమాపై క్యూరియాసిటీ పెంచుతున్నాయి. మలైకోట్టై వాలిబన్ షూటింగ్‌ను మోహన్ లాల్ టీం 2023 జూన్‌లో పూర్తి చేసింది టీం. మోహన్ లాల్ అండ్ డైరెక్టర్ టీం షూటింగ్‌కు ప్యాకప్ చెబుతున్న ఫొటోలు ఇప్పటికే నెట్టింట్లో హల్ చల్ చేస్తున్నాయి. ఈ మూవీలో హరీష్ పేరడి కీ రోల్ పోషిస్తుండగా.. బాలీవుడ్ యాక్టర్లు విద్యుత్ జమ్వాల్, రాధికా ఆప్టే, సోనాలీ కులకర్ణి, డానిష్ సేత్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని మ్యాక్స్ ల్యాబ్స్–సెంచరీ ఫిలిమ్స్ బ్యానర్లపై జాన్–మేరీ క్రియేటివ్ తెరకెక్కిస్తున్నారు. మోహన్ లాల్ దీంతోపాటు వృషభ, 1 సినిమాల్లో నటిస్తున్నాడు. ఇప్పటికే ఈ సినిమాల నుంచి విడుదల చేసిన ఫస్ట్ లుక్స్ నెట్టింట హల్ చల్ చేస్తున్నాయి.

## షూటింగ్ స్పాట్‌లో మహేశ్ బాబు, తమన్నా..



ముంబై నుంచి వచ్చి టాలీవుడ్‌లో వన్ ఆఫ్ ది లీడింగ్ హీరోయిన్‌గా మారిన భామల్లో టాప్‌లో ఉంటుంది తమన్నా శ్రీ సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన ఈ మిల్కీ బ్యూటీ స్టార్ హీరోలతో సినిమాలు చేస్తూ సక్సెస్‌ఫుల్‌గా ప్రయాణాన్ని సాగిస్తుంది. కెరీర్‌లో ఎన్నో సూపర్ హిట్స్ అందుకున్న తమన్నా సూపర్ స్టార్ మహేశ్ బాబుతో కలిసి ఆగడు సినిమాలో మెరిసిందని తెలిసిందే. భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ చిత్రం ఫ్లాప్ టాక్ మూటగట్టుకుంది. చాలా కాలం తర్వాత సరిలేరు నీకెవ్వరు సినిమాలో మహేశ్ బాబుతో కలిసి స్పెషల్ సాంగ్‌లో స్టెప్పులేసింది తమన్నా. ఈ క్రేజీ స్టార్ యాక్టర్లు మళ్లీ ఒకే ఫ్రేమ్‌లో కనిపిస్తే ఎలా ఉంటుంది. అలాంటి టైమే మళ్లీ వచ్చేసింది. మహేశ్ బాబు, తమన్నా మళ్లీ షూటింగ్‌లో పాల్గొన్నారు.

## హీరో నితిన్‌కు షూటింగ్‌లో ప్రమాదం.?



టాలీవుడ్ యంగ్ హీరో నితిన్‌కు ప్రమాదం జరిగినట్లు వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. నితిన్ ప్రస్తుతం వేణు శ్రీరామ్ డైరెక్షన్‌లో తమ్ముడు అనే సినిమా చేస్తుండగా.. దిల్ రాజు ఈ మూవీని నిర్మిస్తున్నాడు. ఇటీవలే ఈ మూవీ ప్రారంభంకాగా.. షూటింగ్ కోసం ఆంధ్రప్రదేశ్ లోని మారేడుమిల్లి అడవులకు వెళ్లారు. షూటింగ్‌లో భాగంగా భారీ యాక్షన్ సన్నీ వేశాలు జరుగు తున్న సమయంలో నితిన్‌కు గాయాలు అయినట్లు వార్తలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.

# గూగుల్‌లో మళ్లీ ఉద్వాసనలు..





న్యూయార్క్ : సెర్చింజన్ దిగ్గజం గూగుల్‌లో మళ్లీ ఉద్యోగులపై వేటు పడనుంది. ఎఐ డివిజన్‌లో ఉద్యోగులను ఇంటికి పంపించడానికి కసరత్తును ప్రారంభించింది.2023లో టెక్ కంపెనీల్లో భారీగా ఉద్యోగాలు ఊడాగ.. 2024లోనూ గూగుల్, అమెజాన్ మరోమారు వేటు వేయనుందనే రిపోర్టులు టెకీలను తీవ్ర ఆందోళనకు గురి చేస్తోంది. తాజాగా అల్ఫాబెట్ యాజమాన్యంలోని ఫిట్‌బిట్ సహ వ్యవస్థాపకుడు జేమ్స్ పార్క్, ఎరిక్ ఫ్రైడ్‌మాన్ సహా వందలాది ఉద్యోగులను గూగుల్ తొలగిస్తోంది. అదే విధంగా అగ్మెంటెడ్ రియాలిటీలో కూడా వందలాది మంది ఉద్యోగులను ఇంటికి పంపిం చడా నికి కసరత్తు ప్రారంభించింది.కంపెనీ పునర్వ్యవస్థీకరణ, వ్యయ నియంత్రణ వ్యూహంలో భాగంగా తొలగింపులు చేపడుతుంది. హార్డ్‌వేర్ డివిజన్, డిజిటల్ అసిస్టెంట్, ఇంజనీరింగ్ బృందాల్లోని ఉద్యోగుల సంఖ్యలో కోత పెట్టనుంది. వాయిస్ ఆధారిత గూగుల్ అసిస్టెంట్, ఎఆర్ హార్డ్‌వేర్ టీం, కంపెనీ సెంట్రల్ ఇంజనీరింగ్ ఆర్గనైజేషన్‌లో పనిచేసే వారిపై ప్రభావం పడనుందని తెలుస్తోంది. ఇ–కామర్స్ దిగ్గజం అమెజాన్‌లోనూ ఎంజిఎం స్టూడియో విభాగంలోని ఉద్యోగులు ఆందోళనలో పడ్డారు. ఇందులోని వందలాది మంది ఉద్యోగులపై వేటు వేయనున్నట్లు బ్లూమ్‌బర్గ్ రిపోర్ట్ చేసింది. అమెజాన్ ప్రైమ్ వీడియో, ఎంజిఎం స్టూడియో విభాగం నుంచి వందల మంది ఉద్యోగులను తొలగించడానికి కసరత్తు జరుగుతోంది.

## వరుసగా మూడో ఏడాది
# 'నెం.1 గ్లోబల్ డెస్టినేషన్'గా నిలిచిన దుబాయ్



ట్రిప్ ఎడ్వైజర్ ట్రావెలర్స్ ఛాయిస్ బెస్ట్ ఆఫ్ ది బెస్ట్ డెస్టినేషన్ అవార్డ్స్‌లో అపూర్వమైన రీతిలో వరుసగా మూడవ సంవత్సరానికి దుబాయ్ నంబర్.1 గ్లోబల్ డెస్టినేషన్ ర్యాంకింగ్‌ను పొందింది.తద్వారా ఈ మైలురాయిని సాధించిన మొదటి నగరంగా అవతరించింది. దుబాయ్ యొక్క తాజా అత్యుత్తమ అంతర్జాతీయ ర్యాంకింగ్‌నును ప్రపంచంలోనే అతిపెద్ద ట్రావెల్ గైడెన్స్ ప్లాట్‌ఫారమ్ అయిన ట్రిప్ ఎడ్వైజర్ తన ట్రావెలర్స్ ఛాయిస్ అవార్డ్స్ 2024లో : బెస్ట్ ఆఫ్ ది బెస్ట్ డెస్టినేషన్స్ ప్రకటించింది. ట్రిప్ ఎడ్వైజర్ కమ్యూనిటీలోని మిలియన్ల మంది గ్లోబల్ ప్రయాణికుల సమీక్షల ఆధారంగా ప్రత్యేకంగా ఎంపిక చేయబడిన విజేతల కారణంగా ఈ ప్రశంస మరింత ప్రాముఖ్యతను సంతరించుకుంది. 1 అక్టోబర్ 2022 నుండి 30 సెప్టెంబర్ 2023 మధ్య 12 నెలల వ్యవధిలో ప్రతి గమ్యస్థానంలో హెూటల్‌లు, రెస్టారెంట్‌లు, అనుభవాల కోసం ట్రిప్ ఎడ్వైజర్ సమీక్షలు, రేటింగ్‌ల నాణ్యత, పరిమాణం సైతం ఈ అవార్డులలో పరిశీలించారు.దుబాయ్ కార్పొరేషన్ ఫర్ టూరిజం అండ్ కామర్స్ మార్కెటింగ్ (విజిట్ దుబాయ్) చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఇస్సామ్ కాజిమ్ మాట్లాడుతూ, "సురక్షితమైన, భద్రమైన, సులభంగా చేరుకోగల గమ్యాన్ని కోరుకునే ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రయాణికులు, కుటుంబాలు– థ్రిల్ కోరుకునే వారు దుబాయ్ యొక్క విభిన్న ఆఫర్‌లను స్వీకరించారు. వ్యాపార సందర్శకులను, సాంస్కృతిక అన్వేషనలను కోరుకునేవారు, నగరంలో మాత్రమే కనుగొనగలిగే ప్రత్యేక అనుభవాలను గుర్తిస్తారు. ట్రిప్ ఎడ్వైజర్, ఇతర డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా, అలాగే నేరుగా నగరంలోనే పర్యాటకుల నుండి మేము స్వీకరించే అభిప్రాయాల సహాయంతో, మేము నగరం యొక్క ఆఫర్‌లు, సేవలలో అత్యున్నత ప్రమాణాలను కొనసాగించడానికి పని చేస్తూనే ఉంటాము" అని అన్నారు.

## పిల్లల కోసం బంగారం లాంటి పథకాలు ఇవి..
# వారి భవితకు కొండంత భరోసా..



పిల్లల ప్రాధాన్యాలు మారిపోతున్నాయి. ఉన్నత చదువులు విదేశాల్లో చదవాలని, భవిష్యత్తు ఉజ్వలంగా ఉండాలని వారు కలలు కంటున్నారు. అందుకు తగిన ప్రోత్సాహం ఇవ్వడం తల్లిదండ్రులుగా అందరి బాధ్యత. వారు కోరుకున్న విధంగా, వారి జీవితాన్ని అందించేందుకు తల్లిదండ్రులు తగిన ప్రణాళికతో ముందుకెళ్లాలి. స్పష్టమైన ఆర్థిక లక్ష్యాలను నిర్ధేశించుకోవాలి. వారి చదువులు, పెళ్లిళ్ల సమయానికి అవసరమైన నిధులను చిన్ననాటి నుంచి కూడబెట్టాలి. కేవలం మీ నెలవారీ సంపాదనలో నుంచి కొంత మొత్తాన్ని పక్కకు తీయడం ద్వారానే మీరు లాంగ్ టెర్మ్ లో మంచి ఆదాయాన్ని సంపాదించవచ్చని మీకు తెలుసా? నిజం అండి.. చిన్న మొత్తంలో నెలవారీ కొంత మొత్తంలో పెట్టుబడి పెట్టడం ద్వారా పిల్లలు యుక్త వయసుకు వచ్చే సరికి వారి అవసరాలకు తగిన మొత్తం సమకూరుతుంది. అలాంటి పథకాలు మార్కెట్లో చాలానే ఉన్నాయి. పైగా కేంద్ర ప్రభుత్వ మద్దతు, భరోసా ఆయా పథకాలకు ఉంటాయి. ఆయా పథకాల్లో మీరు నెలవారీ పెట్టుబడి పెడుతూ ఉంటే.. మంచి వడ్డీ వస్తుంది. మెచ్యూరిటీ సమయంలో పెద్ద మొత్తం లభిస్తుంది కాబట్టి అవి వారి భవిష్యత్తుకు ఉపయోగపడతాయి. అటువంటి బెస్ట్ సేవింగ్స్ స్కీమ్స్ గురించి ఇప్పుడు తెలుసుకుందాం..కేంద్ర ప్రభుత్వం బాలికల కోసం ప్రత్యేకంగా తీసుకొచ్చిన పథకం ఇది. పదేళ్ల కంటే తక్కువ వయసున్న ఆడ బిడ్డల పేరిట తల్లిదండ్రులు ఈ పథకాన్ని ప్రారంభించొచ్చు. పోస్టాఫీసు లేదా బ్యాంకులలో ఈ ఖాతా తెరవచ్చు. దీనిలో నెలనెలా పెట్టుబడి పెట్టే అవకాశం ఉంటుంది.

ఏడాదికి కనీసం రూ. 250 నుంచి గరిష్టంగా 1.50లక్షల వరకూ పెట్టుబడి పెట్టొచ్చు. దీనిపై మంచి వడ్డీ రేటు వస్తుంది. పైగా ఈ పథకం వడ్డీ రేటు కేంద్ర ప్రభుత్వం పెంచింది. ప్రస్తుతం దీనిపై 8.20శాతం వడ్డీ వస్తుంది. ఈ పథకం కాల వ్యవధి 21 సంవత్సరాలు. మీ అమ్మాయి 18 ఏళ్లు నిండిన తర్వాత విద్యా అవసరాల కోసం అప్పటి వరకూ దాచిన మొత్తం నుంచి సగం విత్ డ్రా చేసుకోవచ్చు. అదే విధంగా అమ్మాయికి 21 ఏళ్లు నిండితే మొత్తం నగదు తీసుకోవచ్చు.పిల్లల భవిష్యత్తు అవసరాలను తీర్చడంలో ఈ పథకం కూడా బాగా ఉపయోగపడుతుంది. బ్యాంకు లేదా పోస్టాఫీసులో ఈ పథకాన్ని ప్రారంభించే అవకాశం ఉంది. కేంద్ర ప్రభుత్వం బాలికల కోసం ప్రత్యేకంగా తీసుకొచ్చిన పథకం ఇది. పదేళ్ల కంటే తక్కువ వయసున్న ఆడ బిడ్డల పేరిట తల్లిదండ్రులు ఈ పథకాన్ని ప్రారంభించొచ్చు. పోస్టాఫీసు లేదా బ్యాంకులలో ఈ ఖాతా తెరవచ్చు. దీనిలో నెలనెలా పెట్టుబడి పెట్టే అవకాశం ఉంటుంది. ఏడాదికి కనీసం రూ. 250 నుంచి గరిష్టంగా 1.50లక్షల వరకూ పెట్టుబడి పెట్టొచ్చు. దీనిపై మంచి వడ్డీ రేటు వస్తుంది. పైగా ఈ పథకం వడ్డీ రేటు కేంద్ర ప్రభుత్వం పెంచింది. ప్రస్తుతం దీనిపై 8.20శాతం వడ్డీ వస్తుంది. ఈ పథకం 15 సంవత్సరాల పాటు పెట్టుబడి పెట్టాల్సి ఉంటుంది. ఏడాదికి రూ. 500 నుంచి మొదలు పెట్టి రూ. 1.50 లక్షల వరకూ పెట్టుబడి పెట్టొచ్చు. దీనిపై ప్రస్తుతం 7.10శాతం వడ్డీ వస్తుంది. పిల్లల చిన్నప్పుడే ఈ పథకంలో చేరితే .. వారి ఉన్నత విద్యావసరాలు, పెళ్లిళ్లకు బాగా ఉపయోగపడుతుంది.సాధారణంగా ప్రతి ఉద్యోగికి ప్రతి నెలా తమ వేతానాల్లో నుంచి 12శాతం ఎంప్లాయి ప్రావిడెంట్ ఫండ్(ఈపీఎఫ్) రూపంలో కట్ అవుతుంది. అయితే దీనిని మీరు మీ ఆర్థిక పరిస్థితిని బట్టి మరింత ఎక్కువ చేసుకునే వీలుంటుంది. మీ బేసిక్ శాలరీని బట్టి 100శాతం వరకూ పొదుపు చేసుకోవచ్చు. ఇలా స్వచ్ఛందంగా నగదు పొదుపు చేయొచ్చు. దీనినే వీపీఎఫ్ అని పిలుస్తారు. ఈపీఎఫ్ లో ఎంత వడ్డీ వస్తుందో.. ఈ వీపీఎఫ్ లో కూడా వడ్డీ ఉంటుంది.

ప్రస్తుతం దీనిపై వడ్డీ 8.15శాతం వరకూ వడ్డీ వస్తుంది. అలాగే దీనిపై సంపాదించిన మొత్తానికి పన్ను రాయితీ కూడా ఉంటుంది. కనీసం పదేళ్ల కాలపరిమితితో ఈ మ్యూచువల్ ఫండ్స్ లో పెట్టుబడులు పెడితే మంచి రాబడులు వచ్చే అవకాశం ఉంటుంది. అయితే ఇవి మార్కెట్ ఒడిదొడుకులకు లోనవుతుంటాయి కాబట్టి వీటిల్లో కాస్త రిస్క్ ఉంటాయి.ఫండ్స్ ను ఎంచుకోవడం మ్నే. అందుకోసం మీరు ఆర్థిక నిపుణుడి సలహా తీసుకోవడం ఉత్తమం. మీకు బంగారంపై పెట్టుబడి పెట్టే ఆలోచన ఉంటే.. ప్రత్యక్ష బంగారంపై పెట్టుబడి కాకుండా గోల్డ్ ఎక్స్ చేంజి ట్రేడెడ్ ఫండ్స్ లో కూడా పెట్టుబడి పెట్టొచ్చు. అయితే దీని కోసం కచ్చితంగా డీ మ్యాట్ అకౌంట్ ఉండాల్సిన అవసరం ఉంది. షేర్ రూపంలో ఈటీఎఫ్ కొనుగోలు చేయొచ్చు.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI NO:- TELTEL 02048/2021, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**